



చీపురు పట్టి శుభ్రం చేస్తున్న సీఎం చంద్రబాబు



యాదవుల బజారు వాసులతో మాట్లాడుతున్న సీఎం



స్వచ్ఛరథాలను ప్రారంభిస్తున్న సీఎం చంద్రబాబు



స్వచ్ఛరథాలను పరిశీలిస్తూ..



స్టాల్‌లో రైతుతో మాట్లాడుతూ

"చెడు చేయడానికి ఒక నిమిషం చాలు. మంచి చేయాలంటే చాలా సమయం పడుతుంది. నా శేష జీవితం పేదలకే అంకితం. సంక్షేమ పథకాలను ఒక బాధ్యతగా ఇస్తున్నాను. నిరుపేదలను ఆదుకునేందుకు సూపర్ సిక్స్ తీసుకువచ్చాను. పేదల సమస్యల పరిష్కారం కోసం.. వారు ఆర్థిక ఎదుగుదల కోసమే పీ-4ను అమలు చేస్తున్నాను.' అని ముఖ్యమంత్రి చంద్రబాబు బంగారు కుటుంబాల కార్యక్రమంపై తన ఆలోచన విధానాన్ని స్పష్టం చేశారు."



ఆప్యాయంగా పలకరింపు..



మాచర్లకు స్వాతంత్ర్యం వచ్చింది

చాలా కాలం తర్వాత మాచర్లకు స్వాతంత్ర్యం వచ్చిందని, ఈ ఆనందం అందరి ముఖాల్లో కనిపిస్తోందని.. ఇది శాశ్వతంగా ఉండాలని తాను కోరుకుంటున్నట్లు సీఎం చంద్రబాబు నాయుడు పేర్కొన్నారు. మాచర్లలో శనివారం జరిగిన స్వచ్ఛాంధ్ర, స్వర్ణాంధ్ర సభలో ఆయన పాల్గొని, మాట్లాడారు. ఇక్కడ మళ్లీ టీడీపీ జెండాను ఎగురవేశారని.. మాచర్ల వచ్చినపుడు అఖండ స్వాగతం పలికారని సంతోషం వ్యక్తం చేశారు. ఎక్కడో రాజీవ్ గాంధీ హత్య జరిగిన సందర్భంగా మాచర్లలో ఉండే రౌడీలు, ముఠా నాయకులు ఇక్కడి ప్రజల ఆస్తులను విధ్వంసం చేశారని గుర్తుచేసుకున్నారు. ఎన్నికల ముందు వరకు మాచర్లలో ప్రజాస్వామ్యం, ఎన్నికలు లేవన్న చంద్రబాబు నాయుడు.. చరిత్రలో డిక్టేటర్లకు పట్టిన గతే ఇక్కడి నేతలకు పట్టింద న్నారు. ఇకనైనా ఆ నేతలు పద్ధతులు మార్చుకోకపోతే వారిని ప్రజాస్వామ్యం క్షమించదని తీవ్రంగా హెచ్చరించారు.



- ప్రతి ఒక్కరి ముఖాల్లో ఆ ఆనందం స్పష్టంగా కనిపిస్తోంది
- చాలా కాలం తర్వాత ఇక్కడ టీడీపీ జెండా ఎగుర వేశారు
- చెత్త క్లీన్ చేసినట్లే.. చెత్త రాజకీయాలను క్లీన్ చేస్తా..
- గత ఐదేళ్లలో నాలాంటి నాయకుడే మాచర్లకు రాలేకపోయారు..
- ఇప్పుడు అందరూ స్వేచ్ఛగా వస్తున్నారు..
- స్వర్ణాంధ్ర - స్వచ్ఛాంధ్ర సభలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు

మాచర్ల, సెప్టెంబరు 20 (ఆంధ్రజ్యోతి): మాచర్ల ప్రాంతంలోని ఆత్మకూరు గ్రామానికి చెందిన వారిని గ్రామం నుంచి వెళ్లగొట్టారు. వారిని ఆత్మకూరుకు తీసుకొస్తుంటే నన్ను అడ్డుకున్నారు. నా నివాసానికే తాళ్లు కట్టారు. ఆ తాళ్లే వారికి ఉరి తాళ్లుగా మారాయి. గతంలో ఇక్కడ చాలానే అరాచకాలు జరిగాయి. మాచర్ల మునిసిపల్ ఎన్నికల్లో పార్టీ నేతలపై దాడి చేశారు. అందుకే నేను చెబుతున్నాను రాయలసీమలో ముఠాలు లేకుండా చేశాను. పల్నాడులో ఖబడ్దార్ జాగ్రత్తగా ఉండండి (మిగతా 8వ పేజీలో)





- దత్తత తీసుకున్న కుటుంబాలతో సీఎం చంద్రబాబు, మార్గదర్శకులు

రెండు బంగారు కుటుంబాలు దత్తత

- ముందుకు వచ్చిన మార్గదర్శకులు
- పిల్లలను చదివించాలని సీఎం సూచన

మాచర్ల, సెప్టెంబరు 20 (ఆంధ్రజ్యోతి) : మాచర్లలో నిర్వహించిన స్వచ్ఛాంధ్ర.. స్వర్ణాంధ్ర సభ పేద కుటుంబాలను ఆదుకునేందుకు వేదికైంది. సీఎం చంద్రబాబు నాయుడి సమక్షంలో రెండు బంగారు కుటుంబాలను మార్గదర్శకులు దత్తత తీసుకున్నారు. ఆ కుటుంబాల ఆర్థిక పురోగతికి ప్రణాళికలు రూపొందించాలని చంద్రబాబు మార్గదర్శకులకు సూచించారు. మాచర్ల పట్టణంలోని 11వ వార్డుకు చెందిన బత్తుల నీలావతిని బంగారు కుటుంబంగా ఎంపిక చేశారు. ఆమె పడుతున్న ఇబ్బందులను చంద్రబాబు సమక్షంలో తెలియజేసింది. తల్లిదండ్రులు చిన్న వయస్సులో పెళ్లి చేశారని.. తన భర్త మరణించాడని, ముగ్గురు మగ పిల్లల పోషణకు కూలీ పనులకు వెళ్తున్నట్లు గోడు వెళ్లబోసుకుంది. ముగ్గురు పిల్లలకీ 'తల్లికి వందనం' లబ్ధి చేకూరిందని చెప్పింది. తన తల్లిదండ్రులు కూడా కూలికి వెళ్తుంటారని, అత్త మామలు కూడా సహకరించడం లేదని బాధపడింది. వితంతు పింఛను (మిగతా 8వ పేజీలో)



వివిధ సంఘాలకు చెక్కు అందజేస్తూ..



వైద్యులతో మాట్లాడుతూ..



ఆరోగ్య కేంద్రంలో వైద్య సిబ్బందితో మాట్లాడుతున్న కలెక్టర్

కాచి చల్లార్చిన నీరు తాగాలి

అతిసారా బాధితులను పరామర్శించిన కలెక్టర్ అన్సారియా

గుంటూరు మెడికల్, సెప్టెంబరు 20 (ఆంధ్రజ్యోతి): డయేరియా ప్రబలుతున్న నేపథ్యంలో ప్రతి ఒక్కరూ మరగ కాచి చల్లార్చిన నీటిని తాగాలని, వేడి ఆహార పదార్థాలను తీసుకోవాలని కలెక్టర్ తమీమ్‌అన్సారియా తెలిపారు. జీజీహెచ్, లాంచెస్టర్ రోడ్డులోని ఆరోగ్య కేంద్రాన్ని శనివారం కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేసి అతిసార రోగులను పరామర్శించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అనారోగ్య లక్షణాలు ఉంటే తక్షణం దగ్గరలోని ఆస్పత్రికి వెళ్లాలని ప్రజలకు తెలిపారు. వ్యాధుల సమాచారం అందించేందుకు కలెక్టరేట్‌లో 0863 2234014 నంబరుతో కంట్రోల్‌రూమ్ ఏర్పాటు చేశామన్నారు. అతిసార బాధితుల వివరాల ను ఎప్పటి కప్పుడు అందించాలని డీఎంహెచ్‌వో విజయలక్ష్మి, జీజీహెచ్ సూపరిం టెండెంట్ ఎస్.ఎస్.వి.రమణను ఆదేశించారు. అతిసారాపై జిల్లావ్యాప్తంగా సర్వే నిర్వహించాలని డీఎంహెచ్‌వోను ఆదేశించారు. నంగడిగుంటలో ఇంటింటి ఆరోగ్య సర్వే కార్యక్రమాన్ని కలెక్టర్ తనిఖీ చేశారు. వైద్య సిబ్బంది సందర్శనలు, స్థానికుల తాగునీటి వసతులను అడిగి తెలుసుకున్నారు. స్వస్థ నారీ సశక్తి పరివార్ కార్యక్ర మంలో పాల్గొని గర్భిణులకు సీమంతం చేశారు.

జిల్లా అధికారులకు పోస్టింగ్

- ఏపీ జెన్‌కో ఎండీగా మాజీ కలెక్టర్ నాగలక్ష్మి
- సీఆర్‌డీఏ అదనపు కమిషనర్‌గా మాజీ జేసీ భార్గవతేజ



నాగలక్ష్మి



భార్గవతేజ



మల్లారపు నవీన్

గుంటూరు, సెప్టెంబరు 20 (ఆంధ్ర జ్యోతి): గత వారం ఐఏఎస్‌ల బదిలీలతో జిల్లాకు కొత్తగా కలెక్టర్, జేసీల నియమించి నా ఇక్కడి నుంచి బదిలీ అయిన వారికి పో స్టింగ్‌లు ఇవ్వలేదు. శనివారం వారికి కూడా పోస్టింగ్‌లు దక్కాయి. కలెక్టర్‌గా బాధ్యతలు నిర్వహించి గత వారం బదిలీ అయిన నాగ లక్ష్మికి ఏపీజెన్‌కో మేనేజింగ్ డైరెక్టర్‌గా పోస్టింగ్ లభించింది. ఈ మేరకు శనివారం రాష్ట్ర సాధారణ పరిపాలన శాఖ ఉత్తర్వులు జారీ చేసింది. ఏపీసీఆర్‌డీఏ అదనపు కమిషనర్‌గా విధులు నిర్వహిస్తున్న మల్లారపు నవీన్ సర్వీసులను మున్సిపల్ పరిపాలన శాఖ నుంచి ఉపసంహరించి కృష్ణా జిల్లా జాయింట్ కలెక్టర్‌గా నియమించింది. అలానే జాయింట్ కలెక్టర్‌గా విధులు నిర్వహిస్తూ రెండు వారాల క్రితమే బదిలీ అయిన అమిలినేని భార్గవతేజకు ఏపీసీఆర్‌డీఏ అదనపు కమిషనర్‌గా పోస్టింగ్ ఇచ్చింది. దీంతో జిల్లా లో విధులు నిర్వహిస్తూ బదిలీ అయిన ముగ్గురు ఐఏఎస్ అధికారులకు పోస్టింగ్‌లు లభించాయి.

పిట్‌లైన్లపై.. నిర్లక్ష్యం

పెంచుకోవడంపై దృష్టి సారించని గుంటూరు డివిజన్

- దశాబ్దాలు గడుస్తోన్నా నేటికీ మూడుకు మించి పెరగని సంఖ్య
- రేపల్లె, మాచర్లలో ఏర్పాటు చేసుకుంటే కొత్త రైళ్ల మంజూరుకు అవకాశం

గుంటూరు, సెప్టెంబరు 20 (ఆంధ్రజ్యోతి): గుంటూరు రైల్వే డివిజన్ ఏర్పడి దశాబ్దాలు గడుస్తోంది. అయితే మౌలిక సదుపాయాల కల్పనలో వెనుకంజలోనే ఉంది. గుంటూరు తర్వాత ఏర్పడిన డివిజన్లు మౌలిక సదుపాయాలను కల్పించుకుని కొత్తగా రైళ్లను మంజూరు చేసుకుంటూ ప్రయాణికులకు చేరువ అవుతున్నా యి. పైగా ఆదాయాలను పెంచుకుంటూ వెళ్తు న్నాయి. అయితే గుంటూరు డివిజన్ మాత్రం ఈ విషయంలో తీవ్ర నిర్లక్ష్యం ప్రదర్శిస్తోందన్న విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. సాధారణంగా కొత్తగా రైళ్లు మంజూరు చేయాలంటే ప్రాథమికంగా చూసే పిట్‌లైన్ల సంఖ్య ని పెంచుకోవడంపై దృష్టి సారించడం లేదు. నేటికీ గుంటూరులో రెండు, నల్లపాడులో ఒక పిట్‌లైన్ మాత్రమే అందుబాటులో ఉన్నా యి. ఈ కారణంగా ఏదైనా రైలు గుంటూరు నుంచి ప్రారంభించాలంటే రైల్వే శాఖ వెనకడుగు వేస్తున్నది. పొరుగున ఉన్న ఇతర డివిజన్లు పిట్‌లైన్ సంఖ్యని గణనీయంగా పెంచుకుంటూ నూతన రైళ్లను మంజూరు చేయించుకుంటుంటే గుంటూరు డివిజన్ మాత్రం ఆ దిశగా చర్యలు తీసుకోవడం లేదు. రైళ్లను ప్రైమరీ మెయిన్‌టెన్స్ చేయాలంటే కచ్చితంగా పిట్‌లైన్లు ఉండాల్సిందే. ఇవి ఎన్ని ఎక్కువగా ఉంటే అంత మంచిది. ఇందుకు కారణం ప్రైమరీ మెయిన్‌టెన్స్ సదుపాయం ఉంటే రైళ్లను ఇక్కడి నుంచే రైల్వేబోర్డు ప్రారంభిస్తుంది. అలానే అదర్ ఎండ్ మెయిన్‌టెన్స్(ఓఈఎం)ని కూడా పరిగణనలోకి తీసుకుంటుంది. గుంటూరు రైల్వే డివిజన్ పరిధిలో రేపల్లె, మాచర్ల టెర్మినల్స్‌గా ఉన్నాయి. రేపల్లె నుంచి రెండు ఎక్స్‌ప్రెస్ రైళ్లు ప్రస్తుతం రాకపోకలు సాగిస్తున్నాయి. మాచర్లకు మాత్రం ఎలాంటి ఎక్స్‌ప్రెస్ రైలు సదుపాయం లేదు. కేవలం ప్యాసింజర్ రైళ్లు మాత్రమే ప్రయాణిస్తుంటాయి. ఈ రెండు చోట్ల అవసరమైతే భూసేకరణ జరిపి పిట్‌లైన్లను నిర్మించుకోగలిగితే కొత్త రైళ్లను ఈ టెర్మినల్స్ నుంచి ఇతర ప్రాంతాలకు ప్రవేశపెట్టేందుకు అవకాశం ఉంటుంది.

ఎంపీలైనా స్పందించాలి..

దక్షిణ మధ్య రైల్వే జోన్‌లోని సికింద్రాబాద్, హైదరాబాద్, విజయవాడ, తిరుపతి, గుంతకల్లు తదితర డివిజన్లలో పెద్దసంఖ్యలో పిట్‌లైన్లు ఉన్నాయి. దీంతో ఆయా ప్రాంతాల నుంచి ప్రత్యేకంగా పలు రైళ్లు మంజూరు కాగా ప్రయాణికులకు సౌకర్యంగా ఉంది. ఒక విధంగా ఈ జోన్‌లో అతి తక్కువ సంఖ్యలో పిట్‌లైన్లు కలిగిన డివిజన్‌గా గుంటూరు ఉన్నది. కొద్ది రోజుల్లో ఎస్‌సీఆర్ జోన్ నుంచి గుంటూరు డివిజన్ విడిపోయి సౌత్ కోస్టు రైల్వే జోన్‌లోకి చేరబోతున్న దృష్ట్యా కేంద్ర మంత్రి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్, నరసరావుపేట ఎంపీ శ్రీకృష్ణదేవరాయలు, బాపట్ల ఎంపీ కృష్ణప్రసాద్ ఈ విషయాన్ని కేంద్ర రైల్వే శాఖకు నివేదించి కొత్త పిట్ లైన్లు మంజూరు చేయించాలని ప్రయాణికులు కోరుతున్నారు.

స్వర్ణాంధ్రలో ప్రజలు భాగస్వామ్యం కావాలి

తెనాలిలో పారిశుధ్యంపై దృష్టి సారిస్తామన్న మంత్రి మనోహర్



చినరావూరులో కాల్వలో పూడిక తీయిస్తున్న మంత్రి మనోహర్

తెనాలి అర్బన్, సెప్టెంబరు 20 (ఆంధ్రజ్యోతి): స్వర్ణాంధ్ర స్వచ్ఛాంధ్రలో ప్రజలు కూడా భాగస్వాములు కావాలని మంత్రి నాదెండ్ల మనోహర్ చెప్పారు. చినరావూరులో శనివారం నిర్వహించిన స్వర్ణాంధ్ర - స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో మంత్రి పాల్గొన్నారు. అంగన్‌వాడీ కేంద్రాన్ని పరిశీలించి చిన్నారులతో మంత్రి ముచ్చటించారు. బోసు రోడ్డులోని మంత్రి క్యాంపు కార్యాలయంలో ప్రజల నుంచి దరఖాస్తులు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెనాలి పట్టణ పారిశుధ్యంపై ప్రత్యేక దృష్టి సారిస్తామన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఒక లక్ష్యంతో ప్రతి నెలా ఒక కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారన్నారు. ప్రజలు, అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతోనే పని చేస్తేనే ఆ లక్ష్యం నెరవేరుతుందన్నారు. తెనాలిలో పారిశుధ్యం కోసం రూ.12 కోట్లు ఖర్చు పెడుతుంటే లోపాలు కనిపిస్తున్నాయని వాటిని గుర్తించి వాటి సమీక్షకు వాట్సాప్ సేవలను ప్రారంభిస్తామన్నారు. ప్రజలు వ్యర్థాలను కాల్వల్లో వేయడం సరికాదని చెప్పారు. సబ్ కలెక్టర్ సంజనసింహ, మున్సిపల్ చైర్‌పర్సన్ తాడిబోయిన రాధిక, కమిషనర్ శ్రీకాంత్, డీఎస్పీ జనార్థనరావు, కూటమి నాయకులు పాల్గొన్నారు.

రాష్ట్రాన్ని గాడిలో పెడుతున్నాం

- వైసీపీ హయాంలో కుంటుపడిన అభివృద్ధి
- సమీకృత హాస్టల్ ప్రారంభోత్సవంలో మంత్రి డోలా
- పేదలకు ఆర్థిక స్వాతంత్ర్యంతోనే అభివృద్ధి అన్న పెమ్మసాని

గుంటూరు(విద్య), సెప్టెంబరు 20 (ఆంధ్రజ్యోతి): 'వైసీపీ ప్రభుత్వ హయాంలో అన్ని విభాగాల్లో అభివృద్ధి కుంటుపడింది. కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత మళ్లీ రాష్ట్రాన్ని గాడిలో పెడుతున్నాం..' అని సాంఘిక సంక్షేమశాఖ మంత్రి డోలా బాలవీరాంజనేయస్వామి తెలిపారు. శనివారం గుంటూరు బీఆర్ స్టేడియం ఎదురుగా నూతనంగా నిర్మించిన సమీకృత హాస్టల్ భవనాన్ని కేంద్ర సహాయ మంత్రి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్, ఎమ్మెల్యే మహమ్మద్ నసీర్ అహ్మద్‌లతో కలిసి ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో మంత్రి డోలా మాట్లాడుతూ సమీకృత హాస్టళ్ల అభివృద్ధిని గత ప్రభుత్వం గాలికి వదిలేసిందని విమర్శించారు. అసంపూర్తి పనులను పూర్తి చేయడానికి ప్రభుత్వం ప్రత్యేక ప్రణాళికతో చర్యలు తీసుకుంటుందని తెలిపారు. ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలను రూ.2.50 కోట్లతో అభివృద్ధి చేస్తామని తెలిపారు. జీజీహెచ్‌లో రూ.30 కోట్లతో అభివృద్ధి పనులు జరుగుతున్నాయని తెలిపారు. త్వరలో గుంటూరు ప్రభుత్వ ఆస్పత్రిలో త్వరలో రేడియోథెరపీ ఎక్విప్‌మెంట్ అందుబాటులోకి తీసుకువస్తున్నామన్నారు. లిఫ్టులు, సీటీస్కాన్లు, వెంటిలేటర్లు అందుబాటులోకి రానున్నట్లు తెలిపారు. గుంటూరు నగరంలో బ్రిడ్జిల నిర్మాణం, డ్రెయినేజ్ వ్యవస్థ పునరుద్ధరణకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. పచ్చదనం, పారిశుధ్యం మెరుగుపరుస్తామన్నారు. ప్రజలకు శుద్ధమైన మంచినీరు అందించేందుకు కార్యాచరణ సిద్ధం చేశామని మంత్రి తెలిపారు. సంక్షేమం అంటే కేవలం సహాయం చేయడమే కాదని పేదలకు ఆర్థిక స్వాతంత్ర్యం, చదువుకునే అవకాశాలు, ఆరోగ్య సౌకర్యాలు అందించడమే నిజమైన అభివృద్ధి అని పెమ్మసాని చెప్పారు. ఈ కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాస్, కలెక్టర్ తమీమ్ అన్సారియా, ఎమ్మెల్యేలు బూర్ల రామాంజనేయులు, గళ్లా మాధవి, డిప్యూటీ మేయర్ సజీలా, ఎన్‌హెచ్‌ఏఐ ప్రాజెక్ట్ డైరెక్టర్ పార్వతీశం పాల్గొన్నారు.



హాస్టల్ భవనాన్ని ప్రారంభిస్తున్న మంత్రి డోలా శ్రీబాలవీరాంజనేయస్వామి, కేంద్ర మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్, పల్లా శ్రీనివాస్, ఎమ్మెల్యే నసీర్ , కలెక్టర్ అన్సారియా

'గ్రూప్-1' అవకతవకలపై సీబీఐతో విచారణ జరపాలి

● ఏఐవైఎఫ్ రాష్ట్ర నాయకుడు మహంకాళి సుబ్బారావు

గుంటూరు(విద్య), సెప్టెంబరు 20 (ఆంధ్రజ్యోతి): గ్రూప్-1 మెయిన్స్ పరీక్షలో అవకతవలకు పాల్పడిన వారిపై సీబీఐతో విచారణ చేయించాలని ఏఐవైఎఫ్ రాష్ట్ర నాయకుడు మహంకాళి సుబ్బారావు శనివారం డిమాండ్ చేశారు. గ్రూప్-1 మెయిన్స్ పరీక్ష జవాబు పత్రాలను ఆనాటి ఏపీపీఎస్సీ కార్యదర్శి పీఎస్ఆర్ ఆంజనేయులు ఏక పక్షంగా థర్డ్ పార్టీకి ఇచ్చి డిజిటల్ మూల్యాంకనం చేయించారని ఆరోపించారు. నోటిఫికేషన్‌లో డిజిటల్ మూల్యాంకన పద్ధతి గురించి పొందుపరచ లేదు కాబట్టే పాత పద్ధతిలోనే మ్యాన్యువల్ మూల్యాంకనం చేయించాలని హైకోర్టుకి వెళ్లామని చెప్పారు. కోర్టు మ్యానువల్ పద్ధతిలోనే మూల్యాంకనం చేయాలని సూచించినట్లు తెలిపారు. అయితే మాన్యువల్ మూల్యంకనాన్ని ప్రైవేట్ ప్రాపర్టీ అయిన హాయ్ ల్యాండ్‌లో చేశారని, ఏపీపీఎస్సీ ఛైర్మన్, సభ్యులు కలిసి వారికి అనుకూలమైన అభ్యర్థులకు మార్కులు వేసుకొని నియమించుకున్నారని ఆరోపించారు. గ్రూప్-1 మెయిన్స్ పరీక్షా ఫలితాలలో తప్పులు జరిగాయని అన్నారు. వీటిపైన సీబీఐతో విచారణ చేయించాలని చంద్రబాబును కోరామని, కూటమి ప్రభుత్వం వచ్చి 15 నెలలు దాటినా తమ నిర్ణయాన్ని చెప్పకుండా దాటవేస్తోందని ఆరోపించారు.

రైల్వే ఉద్యోగుల ఆరోగ్యమే మాకు ప్రాధాన్యం

● రైల్వే ప్రజా సంబంధాల అధికారి వినయ్‌కాంత్



గుంటూరు-దొనకొండ సెక్షన్‌లోని రైల్వే ఉద్యోగులకు హెల్త్ ఆన్ వీల్స్ రైలులో పరీక్షలు నిర్వహిస్తున్న వైద్యులు

గుంటూరు, సెప్టెంబరు 20 (ఆంధ్రజ్యోతి): రైల్వే ఉద్యోగుల ఆరోగ్యానికి అధిక ప్రాధాన్యం ఇస్తున్నట్లు గుంటూరు డివిజన్ ప్రజా సంబంధాల అధికారి డీ వినయ్‌కాంత్ అన్నారు. శనివారం గుంటూరు-దొనకొండ సెక్షన్‌లో రైల్వే ఉద్యోగులకు వైద్య పరీక్షలు నిర్వహించేందుకు హెల్త్ ఆన్ వీల్స్ రైలుని నడిపారు. మార్గమధ్యలోని అన్ని స్టేషన్లలో ఈ రైలుని నిలిపి అక్కడి సిబ్బందికి వైద్య పరీక్షలు చేసి మందులు అందించారు. మొత్తం 140 మంది రైల్వే ఉద్యోగులు వారి కుటుంబసభ్యులతో ఈ సదుపాయాన్ని వినియోగించుకున్నారు. గుండె, కంటి, క్యాన్సర్ తదితర స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహించి ముందులు అందజేశారు. ఈ కార్యక్రమంలో రైల్వే సీఎంఎస్ డాక్టర్ సీహెచ్ శ్రీనివాస్, డీఎంవోలు డాక్టర్ ప్రియాంక, డాక్టర్ ప్రకాశ్ పాల్గొన్నారు.

కష్టపడే వారికి టీడీపీ అండగా ఉంటుంది

● డీఎస్ఆర్ సన్మాన కార్యక్రమంలో కేంద్ర మంత్రి పెమ్మసాని



డీఎస్ఆర్ దంపతులను సన్మానిస్తున్న కేంద్ర సహాయ మంత్రి పెమ్మసాని, ఎమ్మెల్సీ ఆలపాటి, ఎమ్మెల్యేలు శ్రావణ్‌కుమార్, మాధవి, నసీర్ అహ్మద్, మేయర్ నాని తదితరులు

గుంటూరు కార్పొరేషన్, సెప్టెంబరు 20 (ఆంధ్రజ్యోతి): నీతి నిజాయితీలతో కష్టపడే వారిని కూటమి ప్రభుత్వం ఎప్పుడూ గుర్తిస్తుందని కేంద్ర మంత్రి పెమ్మసాని అన్నారు. రెరా సభ్యుడిగా నియమితులైన దామచర్ల శ్రీనివాసరావు (డీఎస్ఆర్)కు శనివారం సన్మాన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న డాక్టర్ పెమ్మసాని మాట్లాడుతూ, డీఎస్ఆర్ ప్రజా సమస్యలను పరిష్కరించడంలో ముందుంటారని, ఆయన రెరా పదవికి అన్ని విధాలా అర్హులని పేర్కొన్నారు. అనంతరం చిలకలూరిపేట ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు మాట్లాడుతూ, డీఎస్ఆర్ ఫ్రెండ్స్ సర్కిల్ చేస్తున్న సేవా కార్యక్రమాలు అభినందనీయమన్నారు. ప్రత్తిపాడు ఎమ్మెల్యే రామాంజనేయులు మాట్లాడుతూ, డీఎస్ఆర్ తనకెంతో ఆప్త మిత్రుడని తెలిపారు. ఎమ్మెల్యే మాధవి మాట్లాడుతూ, పార్టీలో సుదీర్ఘకాలంగా కష్టపడి పనిచేసిన డీఎస్ఆర్ సేవలకు గుర్తింపుగా ప్రభుత్వం ఈ పదవి ఇచ్చిందని అన్నారు. ఎమ్మెల్యే నసీర్ అహ్మద్ మాట్లాడుతూ, పార్టీలో అందరికీ సుపరిచితుడైన డీఎస్ఆర్ సేవలు ప్రశంసనీయమని కొనియాడారు. ఎమ్మెల్సీ ఆలపాటి రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ, రెరా సభ్యుడిగా డీఎస్ఆర్ ఆ పదవికి వన్నెతెస్తారన్నారు. నగర మేయర్ కోవెలముడి రవీంద్ర మాట్లాడుతూ, పట్టుదల, కృషి డీఎస్ఆర్‌కు ఎంతో గుర్తింపు తెచ్చాయన్నారు. పార్టీలో అందర్నీ సమన్వయం చేసుకుంటూ ముందుకు సాగుతుంటారని తెలిపారు. తనకు అప్పగించిన బాధ్యతలను చిత్తశుద్ధితో నిర్వహిస్తానని డీఎస్ఆర్ తెలిపారు. పార్టీ అధినేత చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, మంత్రి లోకేశ్‌కు ఆయన ప్రత్యేక అభినందనలు తెలిపారు. అనంతరం డీఎస్ఆర్ దంపతులను మెమెంటో, శాలువాలతో ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో టీడీపీ మాజీ మంత్రి నక్కా ఆనంద్‌బాబు, రాష్ట్ర టీడీపీ నాయకులు మన్నవ మోహన్ కృష్ణ, డేగల ప్రభాకర్, బుచ్చి రాంప్రసాద్, మల్లే ఈశ్వర రావు, ఛైర్మన్ శివారెడ్డి, సభ్యులు వెంకటరత్నం, కులదీప్, నిమ్మల శేషయ్య, తాళ్ల వెంకటేశ్ తదితరులు పాల్గొన్నారు.

యువత మాదక ద్రవ్యాల జోలికి వెళ్లొద్దు

● ఏపీ ఈగల్ టీమ్ ఐజీ ఆకే రవికృష్ణ



ప్రతిజ్ఞ చేస్తున్న ఐజీ రవికృష్ణ

గుంటూరు(విద్య),సెప్టెంబరు 20(ఆంధ్రజ్యోతి): యువత మాదక ద్రవ్యాల జోలికి వెళ్లొద్దని ఏపీ ఈగల్ టీమ్ ఐజీ ఆకే రవికృష్ణ విజ్ఞప్తి చేశారు.మాదక ద్రవ్యాలు వాడితే పరోక్షంగా తీవ్రవాదాన్ని ప్రొత్సాహించినట్లేనని ఆయన పేర్కొన్నారు. చౌడవరంలోని ఆర్వీఆర్‌జేసీ ఇంజనీరింగ్ కళాశాలలో శనివారం యాంటీ డ్రగ్స్, ర్యాగింగ్‌పై అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా రవికృష్ణ డ్రగ్స్ వద్దు బ్రో అనే నినాదంతో విద్యార్థులతో ప్రమాణం చేయించారు. అనంతరం మాట్లాడుతూ ఎంతో భవిష్యత్తు ఉన్న యువత డ్రగ్స్ వలలో చిక్కి జీవితాల్ని, వారి కుటుంబాల్ని నాశనం చేసుకోవద్దని కోరారు. డ్రగ్స్ వాడినా, వాటిని రవాణా చేసినా 5 నుంచి 10 ఏళ్ల పాటు శిక్ష పడే అవకాశం ఉందని హెచ్చరించారు. ఇలా రాష్ట్రంలో వేల మంది శిక్షలు అనుభవిస్తున్నారని, వీరిలో అత్యధికులు చదుకున్న యువతే కావడం ఆందోళనకరమని పేర్కొన్నారు. దేశాన్ని ప్రేమించే ప్రతి ఒక్కరూ డ్రగ్స్‌కి దూరంగా ఉండాలని రవికృష్ణ కోరారు. అనంతరం డీఎస్పీ జి.భానోదయ ప్రసంగిస్తూ, కళాశాలల్లో సేఫ్ క్యాంపస్, యాంటి ర్యాగింగ్ క్లబ్‌లకు యాజమాన్యాలు ప్రాధాన్యమివ్వాలని అన్నారు. యువత ఒత్తిడిని అధిగమించేందుకు యోగా, ధ్యానం, వ్యాయామం, క్రీడలవైపు దృష్టి సారించాలని కోరారు. అనంతరం అదనపు జూనియర్ సివిల్ జడ్జి ఎమ్.జగదీశ్వరి మాట్లాడుతూ, విద్యార్థులు డ్రగ్స్, ర్యాగింగ్, సైబర్ నేరాల చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని అన్నారు. ఓ వ్యక్తి మనోభావాలను దెబ్బతీసే ఎటువంటి చర్యలైనా ర్యాగింగ్ కిందకే వస్తాయని హెచ్చరించారు. కార్యక్రమంలో కళాశాల అధ్యక్ష, కార్యదర్శులు డాక్టర్ రాయపాటి శ్రీనివాస్, రాయపాటి గోపాలకృష్ణ ప్రిన్సిపాల్ డాక్టర్ కొల్లా శ్రీనివాస్, అకడమిక్ ఆర్ అండ్ డీ డైరెక్టర్ డాక్టర్ కె.రవీంద్ర, ఫైనాన్స్ అడ్మినిస్ట్రేషన్ డైరెక్టర్ డాక్టర్ ఎస్వీ శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

ఆధునిక పద్ధతులపై అవగాహన ఉండాలి

● లాం ఫాం ప్రిన్సిపల్ సైంటిస్ట్ యుగంధర్ కుమార్



జీవనోపాదుల సమావేశంలో డీఆర్డీఏ, వ్యవసాయరంగ నిపుణులు

గుంటూరు, సెప్టెంబరు 20 (ఆంధ్రజ్యోతి): వ్యవసాయ రంగంలో సేంద్రియ వ్యవసా యం, తేనెటీగల పెంపకం, పుట్టగొడుగుల సాగు, పౌల్ట్రీ, కిచెన్ గార్డెనింగ్ వంటి ఆధునిక పద్ధతులపై రైతులకు అవగాహన ఉండాలని లాం ఫామ్ ప్రిన్సిపల్ సైంటిస్ట్ యుగంధర్ కుమార్ చెప్పా రు. స్థానిక జడ్పీ కార్యాలయంలో శనివారం జీవనోపాదుల రంగంపై డీఆర్డీఏ ఆధ్వర్యంలో సమన్వయ సమావేశం జరిగింది. ఈ కార్యక్రమంలో లాం ఫాం ప్రిన్సిపల్ సైంటిస్టు యుగం ధర్ కుమార్ మాట్లాడుతూ, తేనెటీగల పెంపకం, పుట్టగొడుగుల సాగు, పౌల్ట్రీ, కిచెన్ గార్డెనింగ్, సేంద్రియ వ్యవసాయం, గేదెలు, గొర్రెలు, పందుల పెంపకం గురించి వివరంగా తెలియజేశారు. ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం మేనేజ్మెంట్, అంతర్‌ప్రెన్యూర్షిప్ విభాగాధిపతి శివరాం మాట్లాడుతూ, వినియోగదారుల ప్రవర్తన, వాణిజ్యం, శాంపిలింగ్ విధానంతో ప్రమోషన్, బ్రాండింగ్ నెలకొల్పేందుకు మార్కెటింగ్ పరిశోధన మీద పనిచేస్తున్నామని చెప్పారు. తాము డీఆర్‌డీఏ కలిసి పనిచేద్దామని కోరారు. త్వరలో కన్వర్జెన్స్ మీటింగ్ పెట్టుకుంటామని, చెప్పారు. సీనియర్ శాస్త్రవేత్తలు డా. దీప, డా. సౌజన్యలక్ష్మి, డా. గంగాదేవిలు రైతులు కొత్తగా ఆలోచించి ఆర్థికంగా, సామాజికంగా అభివృద్ధి చెందవలసిన అవసరాన్ని పవర్‌పాయింట్ ప్రజంటేషన్ ద్వారా వివరించారు. నాబార్డు డీడీఎం పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా నాబార్డ్ కార్యక్రమాలను వివరించారు. పశు సంవర్ధక శాఖ జేడీ, డీఆర్డీఏ ఏడీపీ కిరణ్‌కుమార్, పోటేళ్ల పెంపకం, గేదెలు, పడ్డ దూళ్ళ పెంపకం, కోళ్ళ పెంపకం మొదలైన పథకాల గురించి వివరించారు. జిల్లాలోని డ్వాక్రా మహిళల ద్వారా ఉత్పత్తులను స్టాల్స్‌లో ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో డీపీఎం టీ. అశోక్ కుమార్, డీఆర్డీఏ పీడీ విజయలక్ష్మి, సుజాతమ్మ, కే. సౌభాగ్య లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

ప్రకాశం బ్యారేజీకి కొనసాగుతున్న వరద ఉధృతి



తాడేపల్లి టౌన్, సెప్టెంబరు 20 (ఆంధ్రజ్యోతి): ప్రకాశం బ్యారేజీ వద్ద వరద ఉధృతి కొనసాగుతోంది. ఎగువన వున్న పులిచింతల ప్రాజెక్టు, ప్రధాన వాగుల నుంచి 2,62,097 క్యూసెక్కుల వరద నీరు శనివారం ఇన్‌ఫ్లోగా నమోదయినట్లు నీటిపారుదలశాఖ జేఈ రాజేశ్ తెలిపారు. బ్యారేజీ రిజర్వాయర్‌లో 12 అడుగుల నీటిమట్టం కొనసాగుతుండగా, దిగువకు 2,45,850 క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నారు. అలాగే తూర్పు డెల్టాకు 9,840 క్యూసెక్కులు, పశ్చిమ డెల్టా కాల్వకు 6,407 క్యూసెక్కుల నీటిని వదులుతుండగా, గుంటూరు చానల్‌కు నీటి విడుదలను నిలిపివేశారు. ప్రకాశం బ్యారేజీ దిగువ నదీ తీర ప్రాంతాల వారు అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచించారు.

వీరాంజనేయస్వామికి ఇన్‌కం ట్యాక్స్ డైరెక్టర్ ప్రత్యేక పూజలు



వీరాంజనేయస్వామిని దర్శించుకున్న ఆనందరాజేశ్వర్ దైవార్

పొన్నూరు టౌన్, సెప్టెంబరు 20(ఆంధ్రజ్యోతి): పొన్నూరు పట్టణంలో కొలువై ఉన్న శ్రీ వీరాంజనేయస్వామికి శనివారం నాలుగు రాష్ట్రాల ఇన్‌కంట్యాక్సు డైరెక్టర్ జనరల్ ఆనంద రాజేశ్వర్ దైవార్ ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆలయానికి విచ్చేసిన డైరెక్టర్ జనరల్ దంపతులను ఆలయ ఈవో గద్దె వెంకట అమర్‌నాథ్ మర్యాద పూర్వకంగా స్వాగతం పలికారు. వేదపండితులు వారికి ఆశీర్వచనాలు అందజేసి తీర్థప్రసాదాలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో అర్బన్, రూరల్ పోలీసులు పాల్గొన్నారు.

స్కేటర్ జెస్సీరాజ్‌కు డిప్యూటీ సీఎం పవన్ అభినందన



డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్‌ను కలిసిన జెస్సీరాజ్

మంగళగిరి సిటీ, సెప్టెంబరు 20 (ఆంధ్రజ్యోతి): మంగళగిరికి చెందిన అంతర్జాతీయ స్కేటర్, ప్రధాన మంత్రి రాష్ట్రీయ బాల పురస్కార్ అవార్డు గ్రహీత మాత్రపు జెస్సీరాజ్ ఏపీ అసెంబ్లీ వద్ద డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. దక్షిణ కొరియాలో ఇటీవల జరిగిన ఆసియా చాంపియన్‌షిప్‌లో జెస్సీరాజ్ రజత పతకం సాధించడం పట్ల పవన్ కల్యాణ్ అభినందనలు తెలియజేశారు. జెస్సీరాజ్ కోచ్ సింహాద్రి, ఆమెను ప్రోత్సహిస్తున్న ఎస్ఎస్ఎం పాఠశాల యాజామాన్యాన్ని అభినందించారు. జెస్సీరాజ్ భవిష్యత్తులో మరిన్ని పతకాలు సాధించి రాష్ట్రానికి, దేశానికి మంచి పేరు తేవాలని ఆకాంక్షించారు.

దసరా సెలవులివ్వడంతో విద్యార్థుల ఇంటిబాట

● బస్టాండు, రైల్వే స్టేషన్లు కిటకిట



ఇంటిబాట పట్టిన విద్యార్థులు....

గుంటూరు, సెప్టెంబరు 20: ప్రభుత్వ పాఠశాలలకు, కళాశాలలకు ఈ నెల 22 నుంచి దసరా సెలవులు ప్రకటించడంతో విద్యార్థులు ఇంటిబాట పట్టారు. శనివారం మధ్యాహ్నం నుంచే విద్యార్థుల తల్లిదండ్రులు నగరంలోని హాస్టల్స్ వద్దకు చేరుకుని విద్యార్థుల్ని ఇళ్లకు తీసుకెళ్లే పనిలో పడ్డారు. దీంతో నగరంలోని



ఎన్టీఆర్ ఆర్టీసీ బస్టాండులో విద్యార్థుల కోలాహలం

బస్టాండు, రైల్వేస్టేషన్ విద్యార్థిని విద్యార్థులు వారి తల్లిదండ్రులతో కిటకిటలాడాయి. నగరంలోని అనేక ప్రాంతాల్లో ఆటోలు, సిటీబస్సుల్లో సందడి వాతావరణం నెలకొంది. విద్యార్థిని విద్యార్థులు ఉత్సాహంగా ఉల్లాసంగా ఇంటిబాట పట్టారు.

దసరాకు ఆర్టీసీ ప్రత్యేక సర్వీసులు : డీపీటీవో విమల



గుంటూరు, సెప్టెంబరు 20(ఆంధ్రజ్యోతి): దసరా పర్వదినాన్ని పురస్కరించుకొని ప్రయాణి కుల సౌకర్యార్థం ప్రత్యేక సర్వీసులకు ప్రతిపాదనలు సిద్ధం చేసినట్లు జిల్లా ప్రజా రవాణాధికారి సీహెచ్ విమల తెలిపారు. దసరాకు ప్రధానంగా జిల్లాకు వచ్చే ప్రయాణికుల కోసం గుంటూరు నుంచి హైదరాబాద్, బెంగళూరు, చెన్నైకు సర్వీసులు నడుపుతున్నట్లు ఆమె పేర్కొన్నారు. ముందుగా గుంటూరు నుంచి ఈ నెల 30, అక్టోబరు 1, 2వ తేదీల్లో హైదరాబాద్, చెన్నై, బెంగళూరుకు సర్వీసులు పంపుతున్నట్లు పేర్కొన్నారు. కాగా హైదరాబాద్‌కు 30న హైదరాబాద్‌కు మూడు, చెన్నైకు 2 సర్వీసులు, అక్టోబరు 1న 8, బెంగళూరుకు 3 సర్వీసులు పంపుతామన్నారు. పండుగ ముగిశాక తిరుగు ప్రయాణికుల కోసం రద్దీని బట్టి బస్సులు ఏర్పాటు చేస్తామన్నారు. జిల్లా పరిధిలోని గుంటూరు-1, 2, మంగళగిరి, తెనాలి, పొన్నూరు డిపోల నుంచి అదనపు సర్వీసులు అందుబాటులో ఉంచుతామన్నారు.

గురజాల స్త్రీ శక్తి కార్యక్రమం మహా అద్భుతం

● మంత్రి నారా లోకేశ్ ● యరపతినేని నిఖిల్‌కు పుట్టినరోజు శుభాకాంక్షలు



మంత్రి లోకేశ్‌కు జ్ఞాపికను అందజేస్తున్న యరపతినేని నిఖిల్

గుంటూరు సిటీ, పిడుగురాళ్ల, సెప్టెంబరు 20 (ఆంధ్రజ్యోతి): రాష్ట్రవ్యాప్తంగా కొత్త చర్చకు తెర తీసిన గురజాల స్త్రీ శక్తి కార్యక్రమం మహా అద్భుతమని మంత్రి నారా లోకేశ్ కితాబిచ్చారు. ఒకేసారి 30 వేల మందికి పైగా మహిళామణులను కార్యక్రమంలో పాల్గొనేలా చేయడం గొప్ప సంగతని అభిప్రాయపడ్డారు. గురజాల ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు చిన్న కుమారుడు నిఖిల్ తన పుట్టినరోజు సందర్భంగా మంగళగిరి కార్యాలయంలో మంత్రి నారా లోకేశ్‌ను కలిశారు. ఈ సందర్భంగా గురజాల నియోజకవర్గంలోని పిడుగురాళ్లలో జరిగిన స్త్రీ శక్తి కార్యక్రమాన్ని మంత్రి లోకేశ్ ప్రస్తావించి ప్రత్యేకంగా అభినందించారు. నియోజకవర్గ స్థాయిలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాల గురించి నిఖిల్ మంత్రి లోకేశ్‌కు వివరించారు. నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ తాను చేస్తున్న సేవా కార్యక్రమాల గురించి కూడా తెలిపారు. అన్నింటినీ ఆసక్తిగా విన్న లోకేశ్ మంచి భవిష్యత్తు ఉందంటూ నిఖిల్‌ను కొనియాడారు. పార్టీ బలోపేతానికి మరింత కృషి చేయాలని మార్గ నిర్దేశం చేశారు. పుట్టినరోజు సందర్భంగా నిఖిల్‌కు మంత్రి స్వీట్స్ తినిపించారు. యరపతినేని నిఖిల్ మంత్రి లోకేశ్‌కు జ్ఞాపికను అందజేశారు.

నెక్ సూచించిన కోడిగుడ్ల ధర

● విజయవాడ జోన్ ప్లాస్టిక్ ట్రేలో సరఫరా చేసే ఫారం గేటు గుడ్డు ధర రూ.5.60 ● నెక్ విజయవాడ ఆఫీస్ ఫోన్: 74165 82559

బ్రాయిలర్ ధరలు

అమరావతి పౌల్ట్రీ ఫార్మర్స్ & ట్రేడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్

బ్రాయిలర్ బర్డ్ (కిలో)	135, 145, 155
చికెన్ విత్ స్కిన్(కిలో)	260.00
చికెన్ స్కిన్ లెస్(కిలో)	270.00

గుంటూరు సిటీ వార్తలు

• గుంటూరు తూర్పు • పశ్చిమ



పోస్టర్ విడుదల చేస్తున్న కలెక్టర్ అన్సారియా

రెండు రోజుల్లో ఆరోగ్య సర్వే పూర్తి కావాలి

● కలెక్టర్ తమీమ్ అన్సారియా

గుంటూరు, సెప్టెంబరు 20 (ఆంధ్రజ్యోతి): అతిసార లక్షణాలు కనిపించిన ప్రాంతాల్లో ఆరోగ్య సర్వే రెండు రోజుల్లో పూర్తి కావాలని కలెక్టర్ తమీమ్ అన్సారియా ఆదేశించారు. సీజనల్ వ్యాధులపై శనివారం ఆమె కలెక్టరేట్‌లో సమీక్షించారు. సెప్టెంబర్ 16వ తేదీ నుంచి వివిధ ప్రాంతాల్లో అతిసార లక్షణాలు కనిపించాయన్నారు. ప్రభుత్వాస్పత్రిని సందర్శించి కేసుల పరిస్థితిని తెలుసుకొన్నామని చెప్పారు. క్షేత్ర స్థాయిలో ఆశ, ఏఎన్ఎంలు పటిష్టంగా పని చేయాలన్నారు. ఆశ, ఏఎన్ఎంల వద్దకు వెళ్లకుండా ఆర్ఎంపీ దగ్గరకు వెళుతున్నారంటే సంబంధిత ఆశా, ఏఎన్ఎంలపై చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఆస్పత్రుల్లో చేరిన వారి వివరాలు ఆధారంగా రెండు కేసులు కంటే ఎక్కువ వచ్చిన ప్రాంతాల్లో సర్వే మరింత పక్కాగా జరగాలని ఆదేశించారు. హాట్ స్పాట్‌లను గుర్తించాలని, ఆ ప్రాంతాల్లో అన్ని చర్యలు చేపట్టాలని, వైద్య శిబిరాలు నిర్వహించాలని ఆదేశించారు. తాగునీటి సరఫరాలో అత్యంత జాగ్రత్తలు తీసుకోవాలని ఆమె పేర్కొన్నారు. అంగన్వాడీ, పాఠశాలలు, వసతి గృహాల విద్యార్థుల ఆరోగ్యంపై దృష్టి సారించాలని ఆమె చెప్పారు. అనారోగ్య లక్షణాలు ఉంటే కలెక్టర్ కార్యాలయంలో ఉన్న కంట్రోల్ రూమ్ 08963 2234014కు తెలియజేయాలని సూచించారు.

ఈ సందర్భంగా పోషకాహార పోస్టర్‌ను కలెక్టర్ విడుదల చేశారు. ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ అశుతోష్ శ్రీవాస్తవ, డీఆర్వో ఎన్ఎస్‌కే ఖాజావలి, డీఎంహెచ్‌వో విజయలక్ష్మి, ఆస్పత్రి సూపరింటెండెంట్ ఎస్ఎస్‌వీ రమణ, గ్రామీణ నీటి సరఫరా విభాగం పర్యవేక్షక ఇంజనీర్ కళ్యాణ చక్రవర్తి, డీపీవో బీవీ నాగసాయి కుమార్, ఐసీడీఎస్ ప్రాజెక్టు డైరెక్టర్ పీ.ప్రసూన, డీఈవో రేణుక, జిల్లా బీసీ సంక్షేమ అధికారి మయూరి, ఎన్‌టీఆర్ వైద్యసేవ జిల్లా సమన్వయ అధికారి విజయ్ పాల్గొన్నారు.

ప్రైవేట్ ఆర్‌వో ప్లాంట్ల నీటిని పరీక్షించాలి

జిల్లా వ్యాప్తంగా ప్రైవేటు ఆర్‌వో ప్లాంట్ల నీటిని పరీక్షించాలని కలెక్టర్ అన్సారియా అధికారులను ఆదేశించారు. ప్రజారోగ్య అంశా లపై వైద్య శాఖ, నగరపాలక సంస్థల అధికారులు, తహసీల్దార్లు, ఎంపీడీవోలతో శనివారం సాయంత్రం ఆమె టెలి కాన్ఫరెన్స్ నిర్వహించారు. నగరపాలక సంస్థలు, పంచాయతీలు సరఫరా చేస్తున్న తాగు నీటి వనరులను పూర్తి స్థాయిలో పరీక్షలు నిర్వహించాలని అన్నారు. తాగునీటి సరఫరాలో కలుషితం ఉంటే అందుకు నగరపాలక సంస్థలు, పంచాయతీ అధికారులు బాధ్యత వహించాల్సి ఉంటుందని హెచ్చరించారు.

ఐఏఎస్ అధికారులు నాగలక్ష్మి, భార్గవతేజకు ఘనంగా వీడ్కోలు



బదిలీ అయిన కలెక్టర్ నాగలక్ష్మిని సన్మానిస్తున్న రెవెన్యూ అధికారులు

గుంటూరు, సెప్టెంబరు 20 (ఆంధ్రజ్యోతి): కలెక్టర్‌గా ఎస్ నాగలక్ష్మి, జాయింట్ కలెక్టర్‌గా అమిలినేని భార్గవతేజ విశేష సేవలందించారని రెవెన్యూ అధికారులు ప్రశంసించారు. శనివారం రాత్రి కలెక్టరేట్‌లోని ఎస్ఆర్ శంకరన్ హాల్లో బదిలీపై ఏపీ జెన్కో మేనేజింగ్ డైరెక్టర్‌గా నియమితులైన పూర్వ కలెక్టర్ ఎస్.నాగలక్ష్మి, సీఆర్‌డీఏ అదనపు కమిషనర్‌గా పోస్టింగ్ పొందిన పూర్వ జాయింట్ కలెక్టర్ ఏ భార్గవ్ తేజకు జిల్లా రెవెన్యూ యంత్రాంగం ఆధ్వర్యంలో ఆత్మీయ వీడ్కోలు కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ అశుతోష్ శ్రీవాత్సవ, తెనాలి సబ్ కలెక్టర్ సంజన సింహ, జిల్లా రెవెన్యూ అధికారి ఎన్ఎస్ కే ఖాజావలి, రెవెన్యూ డివిజన్ అధికారి కే శ్రీనివాసరావు, రెవెన్యూ అసోసియేషన్ అధ్యక్షుడు బొప్పరాజు వెంకటేశ్వర్లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నాగలక్ష్మి, భార్గవ్ తేజలను ఘనంగా సన్మానించి జ్ఞాపికలను బహుకరించారు. బదిలీ అయిన కలెక్టర్ ఎస్.నాగలక్ష్మి, జేసీ ఏ భార్గవ్ తేజ మాట్లాడుతూ నూతన కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియా మార్గదర్శకత్వంలో జిల్లా మరింత అభివృద్ధి చెందుతుందని ఆశిస్తున్నామన్నారు. జిల్లా అభివృద్ధికి తోడ్పాటు అందించిన అధికారులు, ఉద్యోగులకు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలుపుతున్నామన్నారు.

కృష్ణనగర్ రైతుబజార్‌ని సందర్శించిన జేసీ



రైతుబజార్‌ని సందర్శించి ఏడీ(ఎం)ని వివరాలు అడిగి తెలుసుకొంటున్న జాయింట్ కలెక్టర్ శ్రీవాస్తవ

గుంటూరు, సెప్టెంబరు 20 (ఆంధ్రజ్యోతి): నగరం లోని కృష్ణనగర్ రైతుబజార్‌ని జాయింట్ కలెక్టర్ అశుతోష్ శ్రీవాస్తవ సందర్శించారు. శనివారం మార్కెటింగ్ శాఖ గుంటూరు జిల్లా ఏడీ పీ.సత్యనారాయణ చౌదరితో కలిసి రైతుబజార్‌కు వెళ్లి అక్కడ కర్నూలు నుంచి దిగుమతి అవుతున్న ఉల్లిపాయల విక్రయాలను పరిశీలించారు. అలానే మదనపల్లె నుంచి వస్తున్న టమాటాలను కూడా సందర్శించారు. ఆ తర్వాత రైతుబజార్‌లో దుకాణాల కేటాయింపుల వివరాలు, డ్వాక్రా సం ఘాల మహిళలకు రిజర్వేషన్, రైతు దుకాణాల గురించి అన్ని వివరాలు అడిగి తెలుసుకొన్నారు. జేసీ మాట్లా డుతూ మార్కెటింగ్ శాఖ నిర్ణయించిన ధరలనే ప్రతీ షాపు బోర్డులపై ఏర్పాటు చేసి ఆ రేటుకే కూరగాయలు విక్రయించాలని ఆదేశించారు. కార్యక్రమంలో మార్కెటింగ్ డీఈఈ ఐ నారాయణ, ఎస్టేట్ అధికారి పాల్గొన్నారు.

టేబుల్ టెన్నిస్ పోటీలకు పులిపాక విద్యార్థుల ఎంపిక

గుంటూరు(విద్య), సెప్టెంబరు 20(ఆంధ్రజ్యోతి): స్కూల్ గేమ్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన జిల్లా స్థాయి టెబుల్ టెన్నిస్ పోటీల్లో ప్రతిభ చూపి రాష్ట్రస్థాయి పోటీలకు స్థానిక బీఆర్ స్టేడియం వద్ద ఉన్న పులిపాక ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులు ఎంపికయ్యారని హెచ్ఎం బీవీ రమణయ్య శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. విద్యార్థులను హెచ్ఎం, వ్యాయామ ఉపాధ్యాయులు అభినందించారు.

ప్రేమించి పెళ్లికి నిరాకరించడంతో యువతి ఆత్మహత్య

గుంటూరు, సెప్టెంబరు 20 (ఆంధ్రజ్యోతి): ప్రేమిస్తున్నానని, పెళ్లి చేసుకుంటా అంటూ నమ్మించి చివరకు ప్లేట్ ఫిరాయించిన నేపథ్యంలో బాధిత యువతి ఉరి వేసుకొని ఆత్మహత్యకు పాల్పడింది. పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. దాసరిపాలెంలోని సీఆర్‌నగర్‌కు చెందిన షేక్ ఖాజావలికి భార్య, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు పెద్ద కుమార్తె షేక్ దిల్ కుష్ (19) ప్రభుత్వ మహిళా కళాశాలలో డిగ్రి చదువుతోంది. అయితే అదే ప్రాంతానికి చెందిన షేక్ రోషన్, దిల్‌ఖుష్ కొంతకాలంగా ప్రేమించుకుంటున్నారు. పెళ్లి చేసుకోవాలనుకున్నారు. దీంతో విషయం దిల్‌ఖుష్ ఇంట్లో చెప్పింది. ఆమె తండ్రి ఖాజా వలి ఈ విషయమై రోషన్ కుటుంబసభ్యుల దృష్టికి తీసుకువెళ్లాడు. ఇరువురికి పెళ్లి చేయాలని ఆయా కుటుంబాలు నిర్ణయించుకున్నాయి. అయితే ఆ తర్వాత రోషన్ ప్లేట్ ఫిరాయించాడు. మనస్థాపానికి గురైన దిల్‌కుష్ శనివారం ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఫ్యానుకు చున్నితో ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడింది. తండ్రి ఖాజావలి ఫిర్యాదు మేరకు నల్లపాడు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

కూతురు అనారోగ్యం చూడలేక తండ్రి...

కూతురు అనారోగ్య సమస్య చూడలేక తండ్రి ఇమాం (54)ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. స్థానిక లాలాపేట పోలీస్‌స్టేషన్ పరిధిలోని ఎల్ఆర్ కాలనీకి చెందిన షేక్ షర్మిల 10 ఏళ్లుగా అనారోగ్య సమస్యలతో బాధపడుతోంది. ఈ నేపథ్యంలో తన కుమార్తె అనారోగ్య సమస్యలను చూడలేక తండ్రి మన స్థాపానికి గురయ్యాడు. ఈనెల 12వ కుమార్తెను కొత్తపేటలోని ప్రైవేట్ ఆస్పత్రిలో చేర్పించారు. ఈ నేపథ్యంలో శనివారం ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఇమామం ఫ్యాన్‌కు ఉరివేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఆయన టైలర్‌గా జీవనం సాగిస్తుంటాడు. ఈ మేరకు లాలాపేట పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

పరిసరాల శుభ్రత వ్యక్తిగత బాధ్యతగా భావించాలి

● కేంద్ర సహాయ మంత్రి పెమ్మసాని



స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర ప్రతిజ్ఞ చేస్తున్న కేంద్ర మంత్రి పెమ్మసాని, కలెక్టర్, మేయర్, కమిషనర్ తదితరులు

గుంటూరు(కార్పొరేషన్), సెప్టెంబరు 20(ఆంధ్రజ్యోతి): పర్యావరణ పరిరక్షణ, పరిస రాల శుభ్రత ప్రతి ఒక్కరూ వ్యక్తిగత బాధ్యతగా భావించాలని, ప్రజల్లో స్వచ్ఛతపై అవ గాహన కల్పించేందుకే ముఖ్యమంత్రి ప్రతి నెల మూడో శనివారం స్వర్ణాంధ్ర, స్వచ్ఛాంధ్ర కార్యక్రమాన్ని విస్తృతంగా చేపడుతున్నట్లు కేంద్ర గ్రామీణాభివృద్ధి, కమ్యూనికేషన్ శాఖ సహాయ మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ అన్నారు. శనివారం స్వర్ణాంధ్ర, స్వచ్ఛాంధ్రలో భాగంగా గుంటూరు నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో పోలీస్ పెరేడ్‌గ్రౌండ్ ఎదుట సెం ట్రల్ డివైడర్‌పై మొక్కలు నాటడం, రోడ్ల స్వీపింగ్, స్వచ్ఛ ప్రతిజ్ఞ కార్యక్రమంలో కలెక్టర్ తమీమ్ అన్సారియా, నగర మేయర్ కోవెలమూడి రవీంద్ర, కమిషనర్ పులి శ్రీనివాసులు, పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే గళ్లా మాధవి, ఏపీఐడీసీ చైర్మన్ డేగల ప్రభాకర్, ఏపీటీఎస్ చైర్మన్ మన్నవ మోహనకృష్ణ, డిప్యూటీ మేయర్ షేక్ సజీలాలతో కలిసి ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా పెమ్మసాని మాట్లాడుతూ ప్రజలు స్వచ్ఛత ను తమ వ్యక్తిగత బాధ్యతగా భావించాలని, నిషేధిత ప్లాస్టిక్‌ని వినియోగించి డ్రెయిన్లలో వేయడం వల్ల వర్షాలకు పొంగి ప్రజలు ఇబ్బందులు పడుతున్నారన్నారు. మరి కొందరు డ్రెయిన్లను ఆక్రమించడం వల్ల కూడా సమస్యగా ఉందన్నారు.

గత ఏడాది కాలం నుంచి పారిశుధ్య పర్యవేక్షణ కోసం కార్పొరేటర్లను, ప్రజారోగ్య అధికారులు, సిబ్బందికి సమన్వయం చేయడం వలన ఉత్తమ మార్పులు వచ్చాయన్నారు. త్వరలో నగరంలో మొక్కలు నిర్వహణ ద్వారా పచ్చదనం పెంపు కోసం ప్రత్యేక చర్యలు తీసుకోనున్నామన్నారు. కార్యక్రమంలో తొలుత డివైడర్‌లో మొక్కలు నాటి, పారిశుధ్య కార్మికులతో పాటు రోడ్‌ని శుభ్రం చేసి, స్వచ్ఛాంధ్ర ప్రతిజ్ఞ చేశారు. కార్యక్రమంలో డీఆర్వో ఖాజావలి, జీఎంసీ డిప్యూటీ కమి షనర్ టి.వెంకటకృష్ణయ్య, ఏడీహెచ్ శాంతి, ఇన్‌చార్జి ఎంహెచ్‌వో రామారావు, వివిధ డివి జన్ల కార్పొరేటర్లు, అధికారులు పాల్గొన్నారు.



ప్రసంగిస్తున్న వి.శ్రీనివాసరావు, వేదికపై కేఎస్ లక్ష్మణరావు తదితరులు

బిహార్ ఓటు పరిణామాలు.. ప్రజాస్వామ్యానికి విరుద్ధం

● సీపీఎం రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాసరావు

గుంటూరు(తూర్పు), సెప్టెంబరు 20(ఆంధ్రజ్యోతి): బిహార్‌లో జరుగుతున్న ఓటు పరిణామాలు ప్రజాస్వామ్యానికి విరుద్ధమని సీపీఎం రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాసరావు విమర్శించారు. గుంటూరు సీపీఎం కార్యాలయంలో శనివారం అంబేద్కర్ జాషువా- పూలే- పెరియార్ లిటరేచర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో బి విల్సన్ అధ్యక్షతన భారత రాజ్యాంగం - ఎన్నికల కమిషన్ - ఓటు పరిణామాలు అంశంపై సభ జరిగింది. ముఖ్యఅతిథిగా హాజరైన వి.శ్రీనివాసరావు మాట్లాడుతూ బిహార్‌లో ఓట్ల చోరీ రాజ్యాంగ స్ఫూర్తికి విఘాతమన్నారు. కేంద్ర ఎన్నికల సంఘం పూర్తిగా ప్రధాన మంత్రి మోదీకి ఊడిగం చేస్తుందని ఆరోపించా రు. మాజీ ఎమ్మెల్సీ కేఎస్ లక్ష్మణరావు మాట్లాడుతూ ఓటర్ల జాబితాపై ప్రతి పక్ష నాయకులు లేవనెత్తిన ప్రశ్నలపై ఈసీ సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో పౌరహక్కుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలుకా చంద్రశేఖర్, ఐలు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నర్రా శ్రీనివాసరావు, దళిత సంఘ నాయకులు ఎస్.ప్రకాష్, చిన్నం డేవిడ్ విలియమ్స్ పాల్గొన్నారు.

బీసీలకు 50 శాతం రిజర్వేషన్ అమలు చేయాలి

● పెమ్మసానికి బీసీ సంక్షేమ సంఘం నేతల విజ్ఞప్తి

గుంటూరు, సెప్టెంబరు 20(ఆంధ్రజ్యోతి): స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీల కు 50 శాతం రిజర్వేషన్లు అమలు చేసేలా చర్యలు తీసుకోవాలని ఏపీ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కుమ్మర క్రాంతికుమార్ సం ఘం నాయకులు కేంద్ర సహాయ మంత్రి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్‌కు విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా క్రాంతికుమార్ మాట్లాడుతూ కూటమి బీసీలకు ఇచ్చిన వాగ్దానాలను అమలు చేయాలని కోరారు. ఎస్సీ, ఎస్టీలకు వలే బీసీలకు కూడా రక్షణ చట్టం కావాలని కోరారు. కార్యక్రమంలో సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అన్నవరపు నాగమల్లేశ్వరరావు, రాష్ట్ర నాయకులు రామకృష్ణ గారు, గుంటూరు అర్బన్ యువజన అధ్యక్షుడు దొంత బ్రహ్మం తదితరులున్నారు.

విద్యుత్ కాంట్రాక్ట్ కార్మికులను రెగ్యులర్ చేయాలి

● విద్యుత్ భవన్ ఎదుట నిరసన

గుంటూరు, సెప్టెంబరు 20 (ఆంధ్రజ్యోతి): విద్యుత్ కాంట్రాక్ట్ కార్మికులను సంస్థలో విలీనం చేసి రెగ్యులర్ చేయాలని డిమాండ్ చేస్తూ యునైటెడ్ ఎలక్ట్రిసిటీ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ (సీఐటీయూ) ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్త పిలుపులో భాగంగా సంగడిగుంట విద్యుత్‌భవన్ ఎదుట నిరసన ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా గౌరవాధ్యక్షుడు బి.లక్ష్మణరావు, జిల్లా ప్రధాన కార్యదర్శి జి.నాగరాజులు మాట్లాడుతూ మూడు రకాలుగా వేతనాలు ఇస్తూ కార్మికుల శ్రమను దోచుకుంటున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో సంఘం నాయకులు బొర్రా సురేష్, నాగవంశీ, తదితరులు న్నారు. అలానే విద్యుత్ సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో సంగడిగుంట విద్యుత్ భవన్ ఎదుట రిలే దీక్షలు శనివారం రెండో రోజుకు చేరాయి.

● విద్యుత్ ఉద్యోగుల దీర్ఘకాలిక సమస్యల పరిష్కారం కోసం రాష్ట్ర వ్యాప్త పిలుపులో భాగంగా నల్లచెరువులోని గుంటూరు టౌన్-1 డివిజన్ కార్యాలయం నుంచి కలెక్టరేట్ వరకు నిరసన ప్రదర్శనకు ఉద్యోగులు తరలిరావాలని జేఏసీ జిల్లా చైర్మన్ ఎం.వీరాంజనేయులు పిలుపునిచ్చారు. సోమవారం ఉదయం 9 గంటలకు డివిజన్ కార్యాలయం వద్దకు తరలిరావాలని కోరారు.

రెజ్లింగ్ పోటీలకు బాలుర హైస్కూలు విద్యార్థుల ఎంపిక

గుంటూరు(విద్య), సెప్టెంబరు 20 (ఆంధ్రజ్యోతి): ఉమ్మడి గుంటూరు జిల్లాకు సంబం ధించి ఈనెల 19, 20 తేదీల్లో అచ్చంపేట సాంఘిక సంక్షేమశాఖ రెసిడెన్సియల్ స్కూల్లో జరిగిన రెజ్లింగ్ పోటీల్లో పాత బస్టాండు వద్ద ఉన్న ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాల విద్యార్థులు ప్రతిభ చూపి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యారని హెచ్ఎం పి.హవీలా శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. విద్యార్థులను ఫిజికల్ డైరెక్టర్ శాంతకుమారి తదిత రులు అభినందించారు.

దసరా సెలవుల్లో పాఠశాలలు నిర్వహిస్తే చర్యలు

గుంటూరు(విద్య), సెప్టెంబరు 20(ఆంధ్రజ్యోతి): ప్రభుత్వం ఈనెల 22 నుంచి అక్టోబరు 2వ తేదీ వరకు దసరా సెలవులు ప్రకటించిందని ఈ సమయంలో పాఠశాలల్ని తెరిస్తే క్రమశిక్షణ చర్యలు తీసుకుంటా మని డీఈవో సీవీ రేణుక శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలోని ఎంఈవోలు, డిప్యూటీ డీఈవోలు పాఠశాలలు నిర్వహించే ప్రైవేటు యాజమాన్యాలపై నిఘా పెట్టాలని, నిబంధనలు ఉల్లంఘిస్తే చర్యలు తీసుకోవాలని సూచించారు.



గుంటూరు జిల్లా పరిషత్‌లో నేలకూలిన వందేళ్ల మహావృక్షం

నేలకూలిన వందేళ్ల మహా వృక్షం

గుంటూరు సిటీ, సెప్టెంబరు 20(ఆంధ్రజ్యోతి): గుంటూరులో ఎడతెరిపి లేకుండా కురు స్తున్న వర్షాలకు భారీ వృక్షాలు నేలకూలుతున్నాయి. జిల్లా పరిషత్ కార్యాలయంలో గత వందేళ్లుగా ఉన్న మహా వృక్షం ఈ వర్షాల ధాటికి నేల కూలింది. సీఈవో కార్యాలయం ఎదురుగా ఉన్న భారీ చింత చెట్టు శుక్రవారం అర్ధరాత్రి దాటిన తర్వాత నేల కూలింది. అంత పెద్ద వృక్షం పడిపోవడంతో మూడు విద్యుత్ స్తంభాలు కూడా నేల కూలి పోయా యి. దీంతో శనివారం జడ్పీ ఆవరణలో విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడింది.

గ్రూప్-1 మెయిన్స్ పరీక్ష అవకతవకలపై సీబీఐ విచారణ చేయించాలి

● ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర నాయకుడు మహంకాళి సుబ్బారావు

గుంటూరు(విద్య), సెప్టెంబరు 20 (ఆంధ్రజ్యోతి): నిరుద్యోగ యువత భవిష్యత్తును అంధకారంలోకి నెట్టి, గ్రూప్-1 మెయిన్స్ పరీక్షలో అవకతవలకు పాల్పడిన వారిపై సీబీఐతో విచారణ చేయించాలని ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర నాయకుడు మహంకాళి సుబ్బారావు శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. గ్రూప్-1 మెయిన్స్ పరీక్ష ఫలితాలను ఆనాటి ఏపీపీఎస్సీ కార్యదర్శి పీఎస్ఆర్ ఆంజనేయులు ఏకపక్షంగా థర్డ్ పార్టీకి ఇచ్చి డిజిటల్ మూల్యాంకనం చేయించారని, నోటిఫికేషన్‌లో డిజిటల్ మూల్యాంకనం పొందుపరచలేదు కాబట్టి పాత పద్ధతిలో మ్యాన్యువల్ మూల్యాంకనం చేయించాలని హైకోర్టుకి వెళ్లారన్నారు. కోర్టు మ్యా నువల్ పద్ధతిలో మూల్యాంకనం చేయమని సూచించినట్లు తెలిపారు. కూటమి ప్రభుత్వం వచ్చి 15నెలలు దాటిన తమ నిర్ణయాన్ని చెప్పకుండా దాటవేస్తున్నారని ఆరోపించారు.

వక్ఫ్ చట్టంపై సుప్రీంకోర్టు తీర్పును స్వాగతిస్తున్నాం : వజీర్

గుంటూరు, సెప్టెంబరు 20(ఆంధ్రజ్యోతి): వక్ఫ్ చట్టంపై సుప్రీంకోర్టు ఇచ్చి న మధ్యంతర తీర్పును స్వాగతిస్తున్నామని మైనార్టీస్ సెల్ ప్రధాన కార్యదర్శి షేక్ లాల్ వజీర్ అన్నారు. పార్టీ జిల్లా కార్యాలయంలో శనివారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం కొత్తగా తీసుకువచ్చిన వక్ఫ్ చట్టం సవరణలపై సుప్రీం కోర్టు తన మధ్యంతర తీర్పును వెల్లడించి ప్రజల విశ్వాసాన్ని గెలిచిందన్నారు. సమావేశంలో హుస్సేన్, చిన్నబాజీ, మాజీ మాస్టారు, జాన్ సైదా పాల్గొన్నారు.

అసైన్మెంట్ పుస్తకాలపై పునః సమీక్షించాలి

● డీఈవోకు ఎన్‌టీఏ నాయకుల విజ్ఞప్తి

గుంటూరు(విద్య), సెప్టెంబరు 20(ఆంధ్రజ్యోతి): ప్రభుత్వం నూతనంగా ప్రవేశ పెట్టిన అసైన్మెంట్ బుక్స్‌పై పునః సమీక్షించాలని నోబుల్ టీచర్స్ అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బి.హైమారావు విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు డీఈవో సీవీ రేణుకకు శనివారం వినతిపత్రం అందజేశారు. ఈ విధానంలో అనేక అంశాలపై ఉపాధ్యాయులు సందేహాలు వ్యక్తం చేస్తున్నారని అన్నారు. కార్యక్రమంలో అధ్యక్షులు పి.సాయివిశ్వనాథ్, ప్రధాన కార్య దర్శి ఎన్.భాస్కరరావు, అసోసియేట్ అధ్యక్షుడు పి.లలితబాబు, మహిళా కన్వీనర్ పద్మా వతి, కార్యదర్శి షేక్ అబ్దుల్ ఖలీల్, నగర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు పాల్గొన్నారు.

ఘనంగా తులసి యోగేష్ జన్మదిన వేడుకలు



తులసీ యోగేష్‌కు శుభాకాంక్షలు తెలియజేస్తున్న నాయకులు, అభిమానులు

గుంటూరు, సెప్టెంబరు 20(ఆంధ్రజ్యోతి): తులసీ సీడ్స్ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్, లఘు ఉద్యోగభారతి రాష్ట్ర అధ్యక్షుడు తులసీ యోగేష్ చంద్ర జన్మదిన వేడుకలు శనివారం అరండల్ పేటలోని యోగీభవన్ జరిగాయి. కార్యాలయ సిబ్బంది, అభిమానులు, శ్రేయోభిలాషుల మధ్య ఆయన కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా మాజీ సర్పంచ్ ఉగ్గిరాల సీతారామయ్య, తోట రామకృష్ణ, బీజేపీ జిల్లా అధ్యక్షులు చెరుకూరి తిరుపతిరావు, దాసరి వాసు, మిరియాల శ్రీనివాస్, బొక్కిసం శివరామ్, దళావాయి సుబ్రహ్మణ్యం, పుచ్చకాయల ఆనంద్, సుప్రీమ్ సర్జికల్స్ జవహర్ తదితరులు హాజరై అభినందనలు తెలియజేశారు. అలానే లక్ష్మీశెట్టి నాని, డేగల లక్ష్మీనారాయణ, పోలీస్ అధికారుల సంఘం మనికే లక్ష్మ య్య, పసుపులేటి రమణయ్య, యర్రంశెట్టి సూరి, తిరుమలశెట్టి రమేష్, యిర్రి కిరణ్, బెవరా శ్రీరాములు, కనకం నరసింహారావు, తరుణ్, భజరంగ్ రామకృష్ణ, దుర్గాప్రసాద్, వైవీ సుబ్బారావు, పోలినేని సాంబశివరావు, తులసి గ్రూప్ సిబ్బంది, వివిధ బ్యాంకు ఉద్యోగులు, వివిధ కంపెనీల ప్రతినిధులు, తదిత రులు విచ్చేసి యోగిష్ కు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు.

గంజాయి విక్రయిస్తే కఠిన చర్యలు : ఎస్పీ

గుంటూరు, సెప్టెంబరు 20 (ఆంధ్రజ్యోతి): గంజాయి విక్రయం, వినియోగం, సరఫరా చేసే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్పీ వకుల్ జిందాల్ హెచ్చరించారు. ఈ మేరకు శనివారం ఆయన మీడియాతో మాట్లాడుతూ జిల్లాను గంజాయి రహిత జిల్లాగా చేయడమే తన లక్ష్యం అన్నారు. గంజాయి మూలాలను కూకటివేళ్లతో పెకలించి వేసే దిశగా ప్రత్యేక ప్రణాళికలు రూపొందిస్తున్నట్లు తెలిపారు. గడచిన రెండు రోజుల్లో సుమారు 3.5 కేజీల గంజాయి సీజ్, 22 మంది నిందితులను అరెస్టు చేశామన్నారు. క్షేత్రస్థాయిలో ముమ్మర దాడులతో పాటు అవగాహన కార్యక్రమాల నిర్వహణ పై ప్రత్యేక దృష్టి సారించినట్లు వెల్లడించారు. గంజాయి కార్యకలాపాల్లో పాల్గొనే వారిపై ప్రత్యేక నిఘాతో పాటు పీడీ యాక్ట్ ప్రయోగిస్తామన్నారు. శాశ్వత పరిష్కార(గంజాయి నిర్మూలన) దిశగా మూలాల వరకు దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే వదిలిపెట్టం

చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే వదిలిపెట్టే ప్రసక్తే లేదని, పేకాట దాడుల్లో పారిపోయిన జూదరులను గుర్తించి, వారిపై కేసులు నమోదు చేశామన్నారు. శుక్రవారం దుగ్గిరాల, తెనాలి రూరల్ పోలీస్‌స్టేషన్ల పరిధిలో పేకాట స్థావరాలపై జరిపిన దాడుల్లో పారిపోయిన 10 మందిని గుర్తించి, వారిపై కేసులు నమోదు చేస్తామన్నారు.

యువకుడి అనుమానాస్పద మృతి

గుంటూరు, సెప్టెంబరు 20(ఆంధ్రజ్యోతి): సికింద్రాబాద్‌కు చెందిన యువకుడు గుంటూరు నగరంలోని కొత్తపేట పోలీస్‌స్టేషన్ పరిధిలో అనుమానాస్పద స్థితిలో మృతి చెందాడు. సుమారు 45 నుంచి 50 సంవత్సరాల వయస్సు కలిగిన మృతుడి వద్ద వి.రవి కిరణ్, తండ్రి రామయ్య, సికింద్రాబాద్ అనే పేరు, చిరునామా ఉంది. ఈ నెల 19న రాత్రి సుమారు 10 గంటల సమయంలో గుంటూరు టౌన్ కొత్తపేటలో గల ఆంజనేయస్వామి గుడి ముందు చనిపోయి పడి ఉండగా చుట్టుపక్కల వారు గమనించి కొత్తపేట పోలీసులకు సమాచారం అందించారు. కొత్తపేట ఏఎస్ఐ కరుణాకర్ సంఘటనా స్థలానికి చేరు కొని మృతుని ఆచూకీ కోసం చుట్టుపక్కల విచారించగా మృతుడు లిబర్టీ థియేటర్ వద్ద గల ధనుష్ మనోహర్ లాడ్జి ముందుగల కిచిడి బండి వద్ద గతంలో పనిచేసేవాడని, అతడు ప్రస్తుతం కొత్తపేటలో గల వాసవీ కన్యక మడత మంచాల లాడ్జిలో ఉంటున్నట్లు పోలీసుల దృష్టికి వచ్చింది. మృతుడి బంధువుల ఆచూకీ లభించనందున కొత్తపేట పోలీసులు మృతదేహాన్ని ప్రభుత్వాస్పత్రిలోని మార్చురీలో భద్రపరిచారు. గుర్తించిన వారు కొత్తపేట సీఐను 8688831320లో సంప్రదించాలని పోలీసులు కోరారు.

నేత్రాల సంరక్షణపై జాగ్రత్త వహించాలి

గుంటూరు(విద్య), సెప్టెంబరు 20(ఆంధ్రజ్యోతి): విద్యార్థినిలు నేత్రాల సంరక్షణపై శ్రద్ధ వహించాలని మాక్స్‌విజన్ ఐ హాస్పిటల్ చైర్మన్ డాక్టర్ రామలింగారెడ్డి పేర్కొన్నారు. శ్రీ అభయ హస్త షిరిడీసాయి సేవాట్రస్ట్ ఆధ్వర్యంలో స్థానిక బ్రాడీపేట బండ్లమూడి హనుమయ్య హైస్కూల్, జూనియర్ ఇంటర్ విద్యార్థినులకు మాక్స్ విజన్ ఐ హాస్పిటల్ ఆధ్వ ర్యంలో శనివారం ఉచిత నేత్ర వైద్య పరీక్షలు నిర్వహించారు. కార్యక్రమంలో అభయ హస్త షిర్డీ సాయి సేవా ట్రస్టు నిర్వాహకులు షేక్ ముజీర్, ఐ క్యాంపు కన్వీనర్ అంజన, జూని యర్ కళాశాల ప్రిన్సిపాల్ పి.సుమతి, ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.



ఉత్సవాల బ్రోచర్లను విడుదల చేస్తున్న ఎమ్మెల్యే మాధవి, పద్మావతి, శ్రీనివాసరావు తదితరులు

22 నుంచి దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలు

● ఎమ్మెల్యే గళ్లా మాధవిచే బ్రోచర్స్ ఆవిష్కరణ

గుంటూరు, సెప్టెంబరు 20(ఆంధ్రజ్యోతి): చుట్టుగుంట శ్రీపోలేరమ్మ దేవస్థానంలో ఈ నెల 22వ తేదీ నుంచి అక్టోబరు 2వ తేదీ వరకు శ్రీదేవీశరన్నవ రాత్రుల మహోత్సవాలు వైభవంగా నిర్వహించనున్నట్లు పశ్చిమ ఎమ్మెల్యే గళ్లా మాధవి తెలిపారు. ఈ సందర్భంగా దేవస్థానంలో శనివారం ఎమ్మెల్యే చేతుల మీదుగా బ్రోచర్స్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని, ఈ ఉత్సవాలను విజయవంతం చేయాలని ఎమ్మెల్యే గళ్లా మాధవి పిలుపునిచ్చారు. కార్యక్రమంలో కార్పొరేటర్ అడకా పద్మావతి, మాజీ కార్పొరేటర్ అడకా శ్రీనివాసరావు, అంగడి శ్రీనివాసరావు, కుమ్మర క్రాంతికుమార్, తుమ్మల నాగేశ్వరరావు, వెంపాటి సాంబిరెడ్డి, కామినేని రామచంద్రరావు పలువురు నాయకులున్నారు.

సమాజ సేవ అభినందనీయం: ఎమ్మెల్యే నసీర్

గుంటూరు, సెప్టెంబరు 20(ఆంధ్రజ్యోతి): సమాజ సేవ చేయడానికి ముందుకు రావడం అభినందనీయమని ఎమ్మెల్యే నసీర్ అన్నారు. వాసవీ కన్యకా పరమేశ్వరి ఆలయంలో హరికుమార్ ఏర్పాటు చేసిన ఆర్వో ప్లాంటును శనివారం ఆయన ప్రారంభించారు. దేవీ శరన్నవరాత్రులను విజయంతంగా నిర్వహించుకునేందుకు కమిటీలను నియమించాలని సూచించారు.

శుభ్రత పెంపొందించడమే స్వర్ణాంధ్ర - స్వచ్ఛాంధ్ర లక్ష్యం

● టీడీపీ రాష్ట్ర కార్యదర్శి కత్తెర సురేష్‌కుమార్



మాట్లాడుతున్న సురేష్‌కుమార్

గుంటూరు సిటీ, సెప్టెంబరు 20(ఆంధ్రజ్యోతి): పరిసరాలను శుభ్రంగా ఉంచడమే 'స్వర్ణాంధ్ర స్వచ్ఛంధ్ర ప్రధాన లక్ష్యమని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్య నిర్వాహ కార్యదర్శి కత్తెర సురేష్‌కుమార్ అన్నారు. శనివారం ఆయన మాట్లాడుతూ స్వర్ణాంధ్ర స్వచ్ఛాంధ్ర కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ప్రతి నెలా మూడో శనివారం ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తుందన్నారు. పారిశుధ్యం నిర్వహణలో ప్రతి పౌరుడు భాగస్వామ్యం కావాలని సూచించారు. క్షేత్రస్థాయిలో వాస్తవ పరిస్థితులను సమీక్షించుకునేం దుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని తెలిపారు. అధికారులు సిబ్బంది సమన్వయం తో కలిసి పారిశుధ్య నిర్వహణ చేపట్టాలన్నారు.



మాచర్లలో శనివారం జరిగిన స్వర్ణాంధ్ర స్వచ్ఛాంధ్ర కార్యక్రమానికి విచ్చేసిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు పుష్పగుచ్ఛాన్ని అందించి స్వాగతం పలుకుతున్న ఉమ్మడి గుంటూరు జిల్లాపరిషత్ చైర్‌పర్సన్ కత్తెర హెనీ క్రిస్టినా (గుంటూరు సిటీ, ఆంధ్రజ్యోతి)





సమావేశంలో మాట్లాడుతున్న సీఎం చంద్రబాబు, చిత్రంలో ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి

టీడీపీకి కార్యకర్తలే బలం

- వారి సంక్షేమానికి కట్టుబడి ఉన్నాం
- కూల్‌గా శ్రీకృష్ణదేవరాయలు.. ఫైర్‌బ్రాండ్‌గా బ్రహ్మారెడ్డి
- కార్యకర్తల సమావేశంలో ముఖ్యమంత్రి చంద్రబాబు

మాచర్ల, సెప్టెంబరు 20 (ఆంధ్రజ్యోతి): కార్యకర్తలే తెలుగుదేశం పార్టీకి బలం అని, వారి సంక్షేమానికి కట్టుబడి ఉన్నామని పార్టీ అధినేత, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తెలిపారు. మాచర్లలో శనివారం జరిగిన స్వర్ణాంధ్ర - స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో భాగం గా టీడీపీ కార్యకర్తలతో చంద్రబాబు సమావేశమై ప్రసంగించారు. మాచర్లలో ఇరవై సంవత్సరాలు కష్టపడ్డారని, సరైన నాయకత్వ లేకపోవడంతో నష్టపోయామని, ఇక నుంచి అలా జరగకుండా చూస్తామన్నారు. సరైన సమయంలో మాచర్ల, పులివెందులలో దుర్మార్గాలను అడ్డుకోగలిగామన్నారు. ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు కూల్‌గా పనిచేసుకుని వెళ్తుండగా, ఎమ్మెల్యే బ్రహ్మారెడ్డి అందుకు భిన్నంగా ఫైర్‌బ్రాండ్‌గా ఉంటూ కార్యకర్తలను కాపాడుకోవడంలో ముందున్నారన్నారు. మాచర్ల నియోజకవర్గంలో చంద్రయ్య, జల్లయ్యలను నష్టపోతే వారి కుటుంబాలకు నష్ట పరిహారం కూడా అందించామన్నారు. కార్యకర్తలంతా ఐక్యంగా ఉండి పార్టీకి సేవలందించాలని కోరారు. ఎక్కడో రాజీవ్‌గాంధీ చనిపోతే మాచర్లను తగలబెట్టారని, ఆ తదుపరి 20 ఏళ్లు వారి ఇష్టారాజ్యంగా యేలారన్నారు. దీన్ని దృష్టిలో పెట్టుకుని జూలకంటిని ఈ ఎన్నికల్లో అభ్యర్థిగా దించామన్నారు. రౌడీయిజాన్ని తట్టుకుంటే మాచర్ల ఎల్లప్పుడూ టీడీపీదేనని అన్నారు.



చంద్రబాబుకు అభివాదం చేస్తున్న మహిళలు

పరిసరాలు శుభ్రంగా ఉంచుకోవాలి

స్వర్ణాంధ్ర - స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో భాగంగా ముఖ్యమంత్రి చంద్రబాబు మాచర్లలోని యాదవులబజారులో పారిశుధ్య కార్మికులతో కలిసి చీపురు పట్టి రోడ్డు ఊడ్చారు. అనంతరం స్థానికులతో మాట్లాడుతూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. పరిశుభ్రత లేకపోతే వ్యాధులు ప్రబలి, అనారోగ్యాలకు గురై ఆర్థికంగా నష్టపోతారని వివరించారు. పారిశుధ్య కార్మికులు కూడా పని ప్రదేశాల్లో చేతులకు గ్లౌజులు ఉపయోగించాలన్నారు. పారిశుధ్య కార్మికులతో ప్రత్యేకంగా సమావేశమై వారు ఎదుర్కొంటున్న సమస్యలను, వారి అనుభవాలను తెలుసుకున్నారు. అనంతరం సాగర్‌రోడ్డులోని ఆర్టీసీ గ్యారేజీ ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన స్వచ్ఛరథాలను ప్రారంభించారు. స్వచ్ఛరథంలో అందించే సేవల గురించి వైద్యులతో చంద్రబాబు చర్చించారు.



డ్వాక్రా ఉత్పత్తులను పరిశీలిస్తున్న సీఎం చంద్రబాబు, కలెక్టర్ కృతికాశుక్లా



యాదవ బజారులో స్థానికులతో మాట్లాడుతున్న చంద్రబాబునాయుడు

మిర్చి బోర్డును ఏర్పాటు చేయాలి

సీఎంకు ఎంపీ శ్రీకృష్ణదేవరాయలు వినతి

మాచర్ల, సెప్టెంబరు 20 (ఆంధ్రజ్యోతి): మాచర్లలో మిర్చి బోర్డును ఏర్పాటు చేయాలని ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు తెలిపారు. శనివారం మాచర్లలో జరిగిన స్వర్ణాంధ్ర - స్వచ్ఛాంధ్ర సభలో ఈ మేరకు ఆయన ముఖ్యమంత్రి చంద్రబాబును కోరారు. గోదావరి నీటిని సాగర్ కుడి కాల్వకు కలపడం ద్వారా మాచర్ల, గురజాల నియోజకవర్గాల్లోని అనేక గ్రామాలకు తాగునీటిని స్థిరీకరించవచ్చన్నారు. నవంబరు, డిసెంబరు నాటికే భూగర్భ జలాలు అడుగంటుతున్నాయని, ఆరు దశాబ్దాలుగా ఈ ప్రాంత ప్రజలు తాగునీటి కోసం తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు.

సూపర్ సిక్స్ సూపర్‌హిట్

ఎమ్మెల్యే బ్రహ్మానందరెడ్డి

ఎన్నికల్లో హామీ ఇచ్చినట్లుగా సూపర్ సిక్స్‌ను అమలు చేస్తూ సీఎం సూపర్‌హిట్ చేశారని ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి తెలిపారు. 75 ఏళ్ల వయసులో కూడా చంద్రబాబు రాష్ట్రాభివృద్ధికి కష్టపడుతున్నారన్నారు. పది లక్షల కోట్ల అప్పు ఉన్నా ఏమాత్రం భయపడలేదన్నారు. చంద్రబాబుపై నమ్మకంతోనే రూ.పది లక్షల కోట్లు పెట్టుబడులు వచ్చాయన్నారు. బనకచర్ల ద్వారా రాయలసీమకు నీరు అందించేందుకు కృషి చేస్తున్నారన్నారు. మోసానికి, అరాచకానికి, విధ్వంసానికి బ్రాండ్ అంబాసిడర్ జగన్ అని తెలిపారు. మాచర్లను ఆదుకోవాల్సిన బాధ్యత సీఎంపై ఉందన్నారు.



మోడల్ మున్సిపాలిటీగా మాచర్ల

మాచర్ల నియోజకవర్గానికి ముఖ్యమంత్రి చంద్రబాబు వరాల జల్లు కురిపించారు. మాచర్లను అదర్శ మునిసి పాల్టీగా తీర్చిదిద్దు తామని, రూ 50 కోట్లు నిధులు మంజూరు చేస్తామని హా మీ ఇచ్చారు. పల్నాడు జిల్లాతో పాటు మాచర్ల తలసరి ఆదా యం తక్కువగా ఉందని చెప్పారు. అన్ని ప్రాంతా లతో సమా నంగా తలసరి ఆదాయం పెంచేందుకు ప్రణాళిక రూపొందిస్తా మని సీఎం ప్రకటించారు. జలజీవన్ మిషన్ పథకం ద్వారా మూ డేళ్లలో ప్రతి ఇంటికి నీళ్ల ఇస్తామని, అమృత్ పథకంలో భాగంగా మాచర్ల తాగు నీటి పథకం విస్తరించి నీరందిచడం జరగు తుంద న్నారు. పల్నాడు జీవనాడి వరికపూడిశెల సఫలీకృతం చేసే బాధ్యత తాను తీసుకుంటా నని సీఎం హామీ ఇచ్చారు. దీని ద్వారా 1.25 లక్షల ఎకరాలకు సాగు నీరు అందుతుందన్న సీఎం.. లక్షమందికి తాగు నీరు అందించే అవకాశం ఉందన్నారు. మొదటి దశలో 1.25 టీఎంసీలు, రెండవ దశలో 6.5 టీఎంసీలు నీరు అందింజేసే బాధ్యత ప్రభుత్వం తీసుకుంటుం దన్నారు. పక్కనే నాగార్జున సాగర్ ఉన్నా.. మాచర్లకు నీరు లేదని, ప్రతి ఎకరాకు నీరు ఇచ్చే విధంగా అన్ని నదులను అనుసంధానం చేసే బాధ్యతను ప్రభుత్వం తీసుకుంటుందన్నారు. గోదావరి జలాలను కుడి కాల్వకు తీసుకొస్తా మన్నారు. రైతుల కోరిక మేరకు ఈ ప్రాంతానికి మిరప బోర్డును తీసుకొచ్చే ప్రయత్నం చేస్తానని హామీ ఇచ్చారు. మాచర్లలో వంద పడకల ఆస్ప త్రిని కూడా మంజూరు చేస్తానని చంద్రబాబు చెప్పారు. పల్నాటి ఉత్సవాలను ప్రభుత్వ పరంగా నిర్వహిస్తామని చె ప్పారు. ఈ ఉత్సవాలను ఘనంగా నిర్వహించాలని చంద్రబాబు కలెక్టర్‌ను ఆదేశించారు.

మాచర్లకు స్వాతంత్ర్యం వచ్చింది

(5వ పేజీ తరువాయి)

రౌడీయిజం.. నేరాలు ఘోరాలు చేస్తే ఊరుకునేది లేదు. మంచి కార్యక్రమాలు చేసి ప్రజల అభిమానాలు పొందాలి. ప్రజల ఆస్తులకు రక్షణగా నిలబడతాం. స్వర్ణాంధ్ర.. స్వచ్ఛాంధ్ర మంచి కార్యక్రమంలో పాల్గొన్నాను. ప్రతి ఒక్కరు పరిశుభ్రత పాటించాలి. ఇక్కడ నేతల మనసుల్లో ఉన్న చెత్తను కడిగేస్తే తప్ప ఈ మాచర్ల బాగుపడదు. గత ప్రభుత్వంలో 85 లక్షల మెట్రిక్ టన్నుల చెత్తంతా రోడ్డపై వేశారు. ఈ చెత్తను క్లీన్ చూసే బాధ్యతను తీసుకున్నాను. చెత్తను క్లీన్ చేసినట్టే చెత్త రాజకీయాలను క్లీన్ చేస్తాను. మాచర్ల ఎన్నికల్లో చశాను. ప్రజాగ్రహం ఎలా ఉంటుందో 33 వేల మేజార్టీతో గెలిపించి చూపించారు. మాచర్ల అనగానే.. రోడ్డుపై అతి కిరాతకంగా కత్తితో జగన్‌కు జై కొట్టాలని బెదిరించినా జై చంద్రబాబు అన్న చంద్రయ్యను హత్య చేశారు. జాలయ్యకు రక్షణ లేకపోతే ఎక్కడకో పోయి తలదాచుకుంటే అతి కిరాతకంగా చంపేశారు. నంబూరు శేషగిరి రావు కూడా వీరోచితంగా పోరాడారు. అలాంటి ప్రజాస్వామ్య వీరులకి శ్రద్ధాంజలి ఘటించి.. చంద్రయ్య కుమారుడికి ఉద్యోగం ఇస్తున్నాం. ఎవరికి అన్యాయం జరిగినా ఈ ప్రభుత్వం ఉపేక్షించదు. న్యాయం చేసే వరకు అండగా ఉంటాం. ఐదేళ్ల నాలాంటి నాయకుడే మాచర్లకు రాలేకపోయిన పరిస్థితి. నేడు ఏవరైనా మాచర్లకు స్వేచ్ఛగా రాగలుగుతున్నారు. అది అప్పటి పరిపాలన, ఇది ఇప్పటి పరిపాలన.' అని సీఎం చంద్రబాబు పరోక్షంగా పిన్నెల్లి సోదరులను చంద్రబాబు హెచ్చరించారు. సభలో రాష్ట్ర మునిసిపల్ శాఖ మంత్రి పి.నారాయణ, జిల్లా ఇన్‌చార్జి మంత్రి గొట్టిపాటి రవికుమార్, కలెక్టర్ కృతికా శుక్లా, ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు, ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మారెడ్డి, స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ ఛైర్మన్ కె.పట్టాభి, ప్రభుత్వ కార్యదర్శి సురేష్‌కుమార్, మునిసిపల్ కమిషనర్ డి.వేణుబాబు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న నీలావతి

రెండు బంగారు కుటుంబాలు దత్తత

(5వ పేజీ తరువాయి)

రావడం లేదని ఆమె తెలపడంతో..వెంటనే స్పందించిన సీఎం చంద్రబాబు.. వితంతు పింఛన్ అమెకు మంజూరు చేయాలని కలెక్టర్‌ను ఆదేశించారు.

నీలావతి కుటుంబాన్ని పీ4 కింద దత్తత తీసుకోవడానికి కేసీపీ సంస్థ ముందుకొచ్చింది. నీలావతికి తమ సంస్థలో పని కల్పిస్తామని సీనియర్ జనరల్ మేనేజర్ వైకుంఠం వెంకటరమణ వేదికపై ప్రకటించారు. ఆమెతో పాటు 50 మందికి కుట్టు మిషన్లు అందిస్తామని తెలిపారు. పిల్లలను ఉన్నత చదువుల బాధ్యతను కేసీపీ తీసుకోవాలని సీఎం కోరడం, వెంటనే అందుకు అంగీకరించడంతో.. కేసీపీ సంస్థను చంద్రబాబు అభినందించారు. సంస్థ ఇంకా ఎన్ని కుటుంబాలను దత్తత తీసుకుంటుందో తెలపాలని, ఈ విషయంలో నాన్చేద్దని చంద్రబాబు కోరారు. దీంతో మరికొన్ని కుటుంబాలను దత్తత తీసుకుంటామని మేనేజర్ ప్రకటించారు. బంగారు కుటుంబాలను దత్తత తీసుకోవడంతోనే సరిపోదని, ఆ కుటుంబాల తలసరి ఆదాయం పెరగాలన్నారు. భవిష్యత్‌లో దీనిని పరిశీలించడం జరుగుతుందని చంద్రబాబు చెప్పారు.

కుమార్తె, చెల్లిని చదివించాలి : నజీరున్

మాచర్లకు చెందిన షేక్ నజీరున్‌ను మరో బంగారు కుటుంబంగా ఎంపిక చేశారు. ఈమె తను పడుతున్న కష్టాల ను చంద్రబాబుకు విన్నవించింది. తన భర్త చనిపోయాడని, కు మార్తె ఉందని.. కూలి పని చేసుకుంటూ కుటుంబాన్ని పోషి స్తున్నానని పేర్కొంది. తనకు చెల్లి ఉంది. కుమార్తెతో పాటు తన చెల్లిని చదివించే బాధ్యత తనపై ఉందని చెప్పుకొచ్చింది. తల్లి ఇటీవలే మరణించిందని, తండ్రి అనారోగ్యంతో ఉన్నా రని.. కూతురు, చెల్లి ఇద్దరు డిగ్రీ చదువుతున్నారని.. ఇద్దరి చదువుకు సాయం అందించాలని కోరింది. దుర్గికి చెందిన విత్తన కంపెనీ యజమాని యాగంటి వెంకటేశ్వర్లు నజీరున్ బంగారు కుటుంబానికి మార్గదర్శిగా నిలిచారు. ఆ ఇద్దరి చదు వుకు సాయం అందిస్తానని వెంకటేశ్వర్లు తెలిపారు. ఆ ఇద్దరు ఎంత వరకు చదువుతారో చదివించి వారిని సెటిల్ చేయాలని చంద్రబాబు సూచించారు. ఈ కుటుంబాన్ని దత్తత తీసుకున్న వెంకటేశ్వర్లును అభినందించా రు.ఆమె తండ్రికి పింఛన్‌కు ఇవ్వాలని కలెక్టర్‌ను ఆదేశించారు.



చంద్రబాబుతో మాట్లాడుతున్న నజీరున్

ఆహ్లాదం.. ఎకో-టూరిజం



ఎకో-టూరిజం ప్రధాన ద్వారం

- సూర్యలంకలో పర్యాటకులను ఆకట్టుకునే విధంగా కాటేజీలు

బాపట్ల, సెప్టెంబరు 20 (ఆంధ్రజ్యోతి): ప్రముఖ పర్యాటక కేంద్రంగా విరాజిల్లుతున్న సూర్యలంక సముద్రతీరంలో ఎకో-టూరిజం కాటేజీలను అత్యంత ఆహ్లాదకరంగా తీర్చిదిద్దారు. జీడిమామిడి తోటల మధ్య 45 రకాల చెట్లు, మొక్కల మధ్య ఆహ్లాదకరమైన వాతావరణంలో చూడ ముచ్చటగా ఉన్న కాటేజీలలో సేద తీరేందుకు దూర ప్రాంతాలు నుంచి ఆన్‌లైన్‌లో బుకింగ్ చేసుకొని పర్యాటకులు వస్తున్నారు. సూర్యలంక నేచర్ క్యాంపు రిసార్ట్స్‌గా ఏర్పాటు చేసిన వీటిలో పర్యాటకుల కోసం బీచ్ సఫారీ, సైకిల్ సఫారీ సదుపాయం కూడా కల్పించారు. కాటేజీల చుట్టూ 45 రకాల మొక్కలు పెంచుతున్నారు. వేసవిలో కూడా చల్లటి వాతావరణంలో ప్రకృతిని ఆస్వాదిస్తూ కాటేజీలలో సరదాగా గడిపేందుకు ఏర్పాట్లు చేశారు. గతంలో తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో ఏర్పాటు చేసిన ఎకో-టూరిజం కాటేజీలకు ఆ తర్వాత వైసీపీ పాలనలో ఆదరణ కరువైంది. వీటి అభివృద్ధిని వైసీపీ పాలకులు గాలికి వదిలేశారు. మొక్కుబడిగా నిర్వహిస్తూ వచ్చారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత దీనిపై మరలా దృష్టి సారించింది. ఇక్కడ మొత్తం 6 కాటేజీలు, ఒక డార్మెటరీ, రెస్టారెంట్, వాటర్‌ప్లాంట్ ఉండగా.. ప్రస్తుతం మరో 6 కాటేజీలు అత్యాధునికంగా ఏర్పాటు చేశారు.



నూతనంగా నిర్మించిన కాటేజీలు



ఎకోటూరిజంలో పర్యాటకులు తిరిగేందుకు ఏర్పాటు చేసిన సైకిళ్ళు



కొరవడిన ఆదరణ

సముద్రానికి కొంత దూరంలో ఎకో-టూరిజం కాటేజీలు ఉండటంతో పర్యాటకుల ఆదరణ కరువైంది. సముద్రం ఎదురుగా ఉండే కాటేజీలకే పర్యాటకులు మొగ్గు చూపుతు న్నారు. అయితే ఇక్కడ పచ్చటి మొక్కలు, చెట్లు, ఆహ్లాదాన్ని పంచే విధంగా ఉన్నాయి. ఆరోగ్యానికి ఉపయోగపడే ప్రకృతి మధ్య ఉండాలనుకునే వారు ఎక్కువగా ఇక్కడకు వస్తుంటారు. సముద్రాన్ని సందర్శించిన తర్వాత ఇక్కడకు వచ్చి మంచి నీటితో స్నానాలు చేసి సేద తీరే అవకాశం ఉంది. కాబట్టి ప్రభుత్వం దీనిని మరింతగా అభివృద్ధి చేసేందుకు అడుగులు వేస్తోంది.

కాటేజీలకు సంబంధించిన ధరలు

సూర్యలంక తీరంలోని ఎకో-టూరిజం కాటేజీలను ఆన్‌లైన్‌లో బుక్ చేసుకోవాలి. సోమవారం నుంచి గురువారం వరకు 24 గంటలకు పాత కాటేజీలకు రూ.3,472, కొత్త కాటేజీలకు రూ. 2,912 ధరను నిర్ణయించారు. శుక్రవారం నుంచి ఆదివారం వరకు పాత కాటేజీలకు రూ. 3,819, కొత్త కాటేజీలకు రూ. 3,203 ధరను నిర్ణయించారు. డార్మెటరీలో మొత్తం 6 బెడ్‌లు ఉండగా.. దీనికి రూ. 4,816 ధరను నిర్ణయించారు. ఎక్స్‌ట్రా బెడ్‌కు విడిరోజుల్లో రూ.998, వారాంతాల్లో రూ. 1098 ధరను నిర్ణయించారు. ఇక్కడ చిన్నచిన్న ఫంక్షన్‌లకు, ఫొటో షూట్‌లకు అవకాశం కల్పిస్తున్నారు.



ఆహ్లాదకరమైన వాతావరణంలో మినీ ఫంక్షన్‌గ్రౌండ్

టూరిజం అభివృద్ధికి ప్రతిపాదనలు


ఎకో-టూరిజం కాటేజీలను మరింత అభివృద్ధి చేసేందుకు అనేక ప్రతిపాదనలు చేశారు. ఇక్కడ సేద తీరే పర్యాటకులు సముద్రానికి వెళ్ళేందుకు ఒక వాహనం ఏర్పాటు చేయాలని ప్రతిపాదించారు. పిల్లల పార్కు అభివృద్ధి, గ్రీనరీ డెవలప్‌మెంట్, మినీ థియేటర్ సౌకర్యంతోపాటు కాటేజీలు పెంచే ఆలోచన చేస్తున్నారు. ప్రభుత్వం దీనికి సంబంధించి నిధులు మంజూరు చేసిన వెంటనే అన్ని రకాల వసతులతో పర్యాటకులకు ఆహ్లాదకరమైన కాటేజీలు మరిన్ని అందుబాటులోకి రానున్నాయి.

తెలుగు భాషోద్దీపనం ద్వారానే

సాంస్కృతిక వికాసం

- లఘు చిత్రాల ప్రదర్శన సభలో వక్తలు

గుంటూరు(తూర్పు), సెప్టెంబరు 20 (ఆంధ్రజ్యోతి): భాషను, సాహిత్యాన్ని, కళలను, ఆచారాలను గౌరవించడం ద్వారానే తెలుగు వికాసాన్ని, సంస్కృతిని రక్షించవచ్చని 2026 ప్రపంచ తెలుగు మహాసభల సన్నాహక కార్యక్రమంలో పలువురు వక్తలు అభిప్రాయపడ్డారు. గుంటూరు భారతీయ విద్యాభవన్ బొమ్మిడాల శ్రీ కృష్ణమూర్తి ఆడిటోరియంలో శనివారం ఆంధ్రా సారస్వత పరిషత్తు ఆధ్వర్యంలో 2026లో జరగనున్న మూడో ప్రపంచ తెలుగు మహాసభల సన్నాహక కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రదర్శించిన లఘు చిత్రాలు ఆకట్టుకున్నాయి. ముఖ్యంగా గిడుగు రామ్మూర్తి పంతులుపై కొత్తపల్లి సీతారాం నిర్మించి దర్శకత్వం వహించి కృత్రిమ మేధస్సుతో రూపొందించిన "తెలుగు వెలుగు గొడుగు గిడుగు" లఘు చిత్రం విశేషంగా ఆకర్షించింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్సీ ఆలపాటి రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ, తెలుగు భాషను పరిరక్షించుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందని అన్నారు. ఎన్టీఆర్ తన చిత్రాల ద్వారా భాషా ఉన్నతికి కృషి చేశారని, ఆయన అడుగుజాడల్లో పయనించాలని కోరారు. మాజీ ఎంపీ డాక్టర్ యార్లగడ్డ లక్ష్మీ ప్రసాద్ మాట్లాడుతూ, జాతి అస్తిత్వానికి మాతృభాష కొలమానమని అన్నారు. గ్రాంధిక భాష నుంచి వ్యవహారిక భాష ప్రాధాన్యాన్ని గుర్తించి దాని అభివృద్ధికి గిడుగు రామ్మూర్తి విశేషంగా కృషి చేశారని కొనియాడారు. గుంటూరు తూర్పు ఎమ్మెల్యే నజీర్ మాట్లాడుతూ, ప్రత్యేక మంత్రిత్వశాఖ ద్వారా తెలుగు భాషా వికాసానికి రాష్ట్ర ప్రభుత్వం శ్రద్ధ తీసుకుంటున్నట్లు చెప్పారు. రాష్ట్ర సాంస్కృతిక మండలి అధ్యక్షురాలు పొడపాటి తేజస్విని మాట్లాడుతూ, వేమన, సుమతీ శతకాల ద్వారా తెలుగు భాషా మాధుర్యాన్ని రుచి చూడవచ్చని అన్నారు. సభకు అధ్యక్షత వహించిన ఆంధ్ర సారస్వత పరిషత్తు రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ గజల్ శ్రీనివాస్ మాట్లాడుతూ, వచ్చే ఏడాది జనవరిలో జరగనున్న మూడో ప్రపంచ తెలుగు మహాసభలు చరిత్రలో చిరస్థాయిగా మిగిలేలా కృషి చేస్తున్నట్టు చెప్పారు. ఈ కార్యక్రమంలో వీవీఐటీ వీసీ వాసిరెడ్డి విద్యాసాగర్, బ్రాహ్మణ పరిషత్ ఛైర్మన్ బుచ్చిరాంప్రసాద్, సినీ ప్రముఖులు దశరథ్, కోన వెంకట్, డీవై చౌదరి, బీవీఎస్ రవి, సిరాశ్రీ, సమన్వయకర్త పీ.రామచంద్రరాజు, తదితరులు పాల్గొన్నారు.



లఘు చిత్రాల ప్రదర్శనను ప్రారంభిస్తున్న, ఎమ్మెల్సీ ఆలపాటి రాజేంద్రప్రసాద్, మాజీ ఎంపీ యార్లగడ్డ లక్ష్మీప్రసాద్, గజల్ శ్రీనివాస్, పొడపాటి తేజస్విని, సినీ ప్రముఖులు

తెనాలి వార్తలు
◆ తెనాలి ◆ పొన్నూరు

ప్రతి ఒక్కరూ స్వచ్ఛాంధ్రలో భాగస్వామ్యం కావాలి

● కలెక్టర్ అన్సారియా


డ్రోన్ కెమెరాలను పరిశీలిస్తున్న కలెక్టర్ అన్సారియా, ఎమ్మెల్యే నరేంద్ర తదితరులు

పెదకాకాని, సెప్టెంబర్ 20(ఆంధ్రజ్యోతి): ప్రతి ఒక్కరూ స్వచ్ఛ ఆంధ్రలో భాగస్వామ్యం కావాలని జిల్లా కలెక్టర్ ఎ.తమీమ్ అన్సారియా పిలుపునిచ్చారు. స్వర్ణ ఆంధ్రా- స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా జిల్లా నీటి యాజమాన్య సంస్థ ఆధ్వర్యంలో పెదకాకాని మండలం తక్కెళ్లపాడు గ్రామంలో శనివారం జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్యే ధూళిపాళ్ల నరేంద్ర కుమార్ తో కలసి జిల్లా కలెక్టర్ పాల్గొన్నారు. కార్యక్రమంలో భాగంగా మొక్కలను నాటారు. విద్యార్థులతో కలిసి ర్యాలీ నిర్వహించారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ హరిత ఆంధ్రప్రదేశ్ నినాదంతో ఈ నెల స్వర్ణ ఆంధ్రా స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం నిర్వహిస్తున్నామని తెలిపారు. రాష్ట్రంలో 33 శాతంలో మొక్కలు ఉండాలని ప్రభుత్వ ఆశయమని, గుంటూరు జిల్లాలో కేవలం 7 శాతం మాత్రమే ఉందన్నారు. జిల్లా వ్యాప్తంగా రహదారుల ప్రక్కన, ఖాళీ స్థలాలు, కార్యాలయాలలో పెద్ద ఎత్తున మొక్కలు నాటుటకు చర్యలు చేపట్టామని చెప్పారు. శాసనసభ్యులు ధూళిపాళ నరేంద్ర కుమార్ మాట్లాడుతూ ప్రజల కోసం పని చేసే ప్రభుత్వం ఉందన్నారు. స్వర్ణ ఆంధ్రా స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంను విజయవంతం చేయాలని కోరారు. రైతు గ్రూప్ లకు ఐదు వ్యవసాయ డ్రోన్లు, భూసార పరీక్ష కార్డులు పంపిణీ చేశారు. స్వర్ణ ఆంధ్రా స్వచ్ఛ ఆంధ్ర ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా నీటి యాజమాన్య సంస్థ ప్రాజెక్ట్ డైరెక్టర్ వి.శంకర్, జడ్పీ ఉప ముఖ్య కార్యనిర్వాహక అధికారి కృష్ణ, జిల్లా పంచాయతీ అధికారి బి.వి. నాగ సాయి కుమార్, మండల తహసీల్దారు కృష్ణ కాంత్, ఎంపీడీఓ శ్రీనివాసరావు, పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస రెడ్డి, అధికారులు, స్థానిక ప్రజా ప్రతినిధులు, విద్యార్థులు పాల్గొన్నారు.

యువకుడికి కత్తిపోట్లు

చేబ్రోలు, సెప్టెంబరు 20 (ఆంధ్రజ్యోతి): అర్ధరాత్రి స్థానిక యువకుల మధ్య జరిగిన వివాదంలో ఓ వ్యక్తిని కత్తితో గాయపరచిన సంఘటన చేబ్రోలు మండలం నారాకోడూరు గ్రామంలో చోటుచేసుకుంది. వివరాలలోకి వెళితే నారాకోడూరు గ్రామానికి చెందిన మురళి అనే వ్యక్తి తన పుట్టినరోజు సందర్భంగా రాత్రి తన మిత్రులతో కలసి పార్టీ ఏర్పాటు చేసుకున్నాడు. ఈ కార్యక్రమానికి తన స్నేహితులందరిని పిలిచి ఆరాత్రి రికార్డింగ్ డాన్స్ ప్రోగ్రాం ఏర్పాటు చేశాడు. డాన్స్ చూసేందుకు స్థానిక ఎస్సీ కాలనీకి చెందిన యువకులు కొంతమంది రాగా డాన్స్‌ల విషయమై వివాదం పెరగడం జరిగింది. ఈ క్రమంలో గౌతమ్‌కృష్ణ ను శ్రీకర్‌చేతులతో దాడిచేయగా, వరుణ్ కత్తితో గాయపరిచాడు. తీవ్రంగా గయపడిన గౌతమ్‌కృష్ణను వడ్లమూడిలోని వైద్యశాలకు తరలించారు. .ఎస్ వీరనారాయణ కేసు నమోదు చేసి దర్యాప్తుచేస్తున్నారు.

మౌలిక వసతుల కల్పనకు ప్రాధాన్యం

● కసుకర్రులో రూ.90లక్షలతో ఇంటింటికీ కుళాయిలు
● ఎమ్మెల్యే ధూళిపాళ్ల


అభివృద్ధి శిలాఫలకాలను ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే నరేంద్రకుమార్

పొన్నూరు టౌన్, సెప్టెంబరు 20(ఆంధ్రజ్యోతి): గ్రామాల్లో ప్రజల మౌలికవసతుల కల్పనకు అత్యధిక ప్రాధాన్యమిస్తామని ఎమ్మెల్యే, సంగం డెయిరీ చైర్మన్ ధూళిపాళ్ల నరేంద్రకుమార్ అన్నారు. మండల పరిధిలోని కసుకర్రు గ్రామంలో శనివారం గ్రామీణ నీటి సరఫరా శాఖ ఆధ్వర్యంలో జేజేఎం గ్రాంటు రూ..90లక్షలతో నూతన తాగునీటి పథకం ఇంటింటి కుళాయిలు పథకానికి ఎమ్మెల్యే భూమిపూజ చేసి పనులు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతంలో ప్రజలు మౌలికవసతుల లేమితో ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు చెప్పారు. ఎన్నికల హామీల అమల్లో భాగంగా ప్రజలకు సురక్షిత తాగునీరు అందించేందుకు కృషిచేస్తున్నట్లు తెలిపారు. ఈ పథకంలో భాగంగా కసుకర్రు గ్రామంలో రూ.90లక్షల వ్యయంతో తాగునీటి పథకాన్ని నిర్మించి, పైప్‌లైన్ల ద్వారా ఇంటింటికీ కుళాయిలను ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. వైసీపీ పాలనలో గ్రామాల అభివృద్ధిని పూర్తిగా నిర్లక్ష్యం చేశారని ఆరోపించారు. ప్రజాసమస్యల పరిష్కారంపై దృష్టిసారించని వైసీపీ పాలకులు నేడు కూటమి ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి సంక్షేమాన్ని ఓర్వలేక విమర్శలు చేస్తున్నారని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో కూటమి పార్టీల నాయకులు, పలు ప్రభుత్వ శాఖల అధికారులు పాల్గొన్నారు.

మహిళల ఆదాయం పెంపునకు కృషి

పొన్నూరు టౌన్, సెప్టెంబరు 20(ఆంధ్రజ్యోతి): మహిళల ఆర్థికాభివృద్ధికి కూటమి ప్రభుత్వం పాటుపడుతుందని ఎమ్మెల్యే, సంగం డెయిరీ చైర్మన్ ధూళిపాళ్ల నరేంద్రకుమార్ అన్నారు. పురపాలక సంఘ పరిధిలోని 3వ వార్డు సిద్ధివినాయక నగర్‌లో రూ.16లక్షలతో నిర్మించే డ్రెయిన్లు, 31వ వార్డులో రూ.8.40లక్షలతో నిర్మించే డ్రెయిన్లు ఎమ్మెల్యే శనివారం శంకుస్థాపన చేశారు. స్వచ్ఛ ఆంధ్ర, స్వర్ణ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా సిద్ధివినాయక నగర్‌లో మొక్కలు నాటి వాటి సంరక్షణ బాధ్యతను స్థానికులకు అప్పగించారు. అనంతరం జరిగిన మహిళల ముఖాముఖి కార్యక్రమంలో స్వచ్ఛ పొన్నూరుకు సహకారం అందిస్తామని ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా జరిగిన సభలో పొదుపు మహిళలతో ముఖాముఖి నిర్వహించి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళల ఆదాయం పెంచేందుకు ప్రభుత్వం సంక్షేమ పథకాలు అమలు చేస్తుందని తెలిపారు. ఇప్పటికే తల్లికి వందనం, ఉచిత గ్యాస్ సిలిండర్‌లు, అన్నదాతా సుఖీభవ, పింఛన్లు పెంపు పథకాలతో పాటు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యాన్ని అందించామన్నారు. వార్డుల్లో పర్యటించినప్పుడు నూతన పెన్షన్ల కోసం ప్రజల నుండి వినతులు అందుతున్నాయని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించనున్నట్లు తెలిపారు. పొన్నూరు పట్టణంలో ప్రజలకు అవసరమైన మౌలికవసతులను కల్పిస్తున్నట్లు వివరించారు. డీఆర్‌డీపీ ద్వారా రు.5కోట్లు నిధులు మంజూరు చేయించుకొని భావనగర్ కాలనీలో పార్కు నిర్మాణంతో పాటు అనేక ప్రాంతాల్లో రహదారులు, మురుగు నీటి కాలవల నిర్మాణం చేపడుతున్నట్లు తెలిపారు. వైసీపీ ప్రభుత్వంలో నిలిపివేసిన అమృత్ పథకం ద్వారా పట్టణంలోని ప్రజలకు తాగునీరు సమృద్ధిగా అందించేందుకు రు.17కోట్లు విడుదల చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరినట్లు వివరించారు. ప్రజల సంక్షేమాభివృద్ధికి పాటుపడుతున్న కూటమి ప్రభుత్వానికి ప్రజలు అండగా నిలవాలని కోరారు. అలాగే పురపాలక సంఘ అభివృద్ధిలో తమ వంతు భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ముప్పాళ్ల రమేష్‌బాబు, కూటమి నేతలు తదితరులు పాల్గొన్నారు.


మహిళలతో ముఖాముఖి మాట్లాడుతున్న ఎమ్మెల్యే నరేంద్రకుమార్

కోడు వంతెన చప్టాకు వరద తాకిడి

● కోతకు గురవడంతో రైతులకు కష్టాలు


వరద తాకిడికి కొట్టుకుపోయిన కోడు వంతెన చప్టా

చేబ్రోలు, సెప్టెంబరు 20 (ఆంధ్రజ్యోతి): చేబ్రోలు మండలంలోని శలపాడు, వేజండ్ల, సుద్ధపల్లి, శేకూరు, వీ.ఎన్ పాలెం గ్రామ రైతులకు సంబంధించిన సుమారు 500 హెక్టార్లలో పంటపొలాలకు వెళ్లే మార్గంలో ఉన్న కోడు వంతెన చప్టా వరద నీటికి కోతకు గురైంది. గుంటూరు నుంచి సంగం జాగర్లమూడి మీదుగా తెనాలి వెళ్లే నల్ల డ్రెయిన్ చేబ్రోలు మండలం శలపాడు మీదుగా ప్రవహిస్తుంది. గత వారం, పది రోజులుగా వరుసగా కురుస్తున్న వర్షాల కారణంగా గుంటూరు నగరంలోని వరద నల్లడ్రెయిన్‌లోకి రావడంతో శలపాడులోని జాకీర్ వంతెన నల్ల డ్రెయిన్ కట్టలు కోతకు గురయ్యాయి. వరద నీటి ప్రవాహానికి జాకీర్ వంతెన వద్ద ఇరువైపులా మట్టి కొట్టుకుపోయి రాళ్లు తేలాయి. సుద్ధపల్లి, శలపాడు, వీఎన్‌పాలెం, పెదకాకాని మండలం అనుమర్లపూడి గ్రామాలకు చెందిన రైతుల పంట పొలాలు జాకీర్ వంతెనకు ఆవల వైపు ఉన్నాయి. దీంతో రాకపోకలకు ఇబ్బందిగా మారాయి. ఇటీవల కురుస్తున్న వర్షాలకు వంతెన పాడవడంతో ఆయా గ్రామాల రైతులు పండించిన పంట తరలింపు ప్రశ్నార్థకంగా మారింది. అధికారులు త్వరితగతిన స్పందించి వంతెనకు ఇరువైపులా చప్టాను నిర్మించాలని రైతులు కోరుతున్నారు.

ప్రణాళికాబద్ధంగా గ్రామాల అభివృద్ధి

● ఎంపీడీవో విజయలక్ష్మి



శిక్షణా కార్యక్రమంలో మాట్లాడుతున్న ఎంపీడీవో విజయలక్ష్మి తదితరులు

కొల్లిపర, సెప్టెంబరు 20(ఆంధ్రజ్యోతి): సొంత ఆదాయ వనరులతో ప్రణాళికాబద్ధంగా గ్రామాలను అభివృద్ధి చేసుకోవాలని ఎంపీడీవో విజయలక్ష్మి అన్నారు. శనివారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ప్రజాప్రతినిధులకు, పంచాయతీ కార్యదర్శులకు సొంత ఆదాయ వనరులు అనే అంశంపై జరిగిన శిక్షణా కార్యక్రమంలో ఆమె ప్రసంగించారు. కార్యక్రమానికి డిప్యూటీ ఎంపీడీవో భార్గవ్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా విజయలక్ష్మి మాట్లాడుతూ సొంత ఆదాయ వనరులపై ప్రత్యేక దృష్టి పెట్టాల్సిన అవసరం ఎంతైన ఉందన్నారు. ఎంపీపీ భీమవరపు పద్మావతి మాట్లాడుతూ ప్రజాప్రతినిధులు, అధికారులు కలిసికట్టుగా పనిచేస్తే గ్రామాలు మరింత అభివృద్ధి చెందటానికి అవకాశం ఉందన్నారు. కార్యక్రమంలో పరిపాలనాధికారి ప్రతాప్‌రెడ్డి, సీనియర్ అసిస్టెంట్ శ్రీనివాసమూర్తి తదితరులు పాల్గొన్నారు.

కిక్ బాక్సింగ్‌లో నారాకోడూరు విద్యార్థులకు బంగారు పతకాలు

చేబ్రోలు, సెప్టెంబరు 20(ఆంధ్రజ్యోతి): చేబ్రోలు మండలంలోని నారాకోడూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు చదువుతున్న విద్యార్థులు కిక్ బాక్సింగ్‌లో ప్రతిభ కనబరిచారని, బంగారు పథకాలు సాధించిన క్రీడాకారులకు అభినందన కార్యక్రమం నిర్వహించడం జరిగిందని ప్రధానోపాధ్యాయులు ఎం.ఏడుకొండలు తెలియజేశారు. విశాఖపట్నంలో ఆంధ్ర యూనివర్సిటీ క్యాంపస్‌లో జరిగిన అస్మిత కిక్ బాక్సింగ్ లీగ్ 2025-26 ఖేలో ఇండియా పోటీల్లో నారాకోడూరు పాఠశాల విద్యార్థులు కే.నాగచరిత, జి. బిందు, ఈ మిల్కీ బంగారు పతకం సాధించారని జి.దైవ కృప, ఎస్ తనుశ్రీ, కే పల్లవి ముగ్గురు సిల్వర్ మెడల్ సాధించారని తెలియజేశారు. నారాకోడూరు గ్రామంలోని సీఎంఎస్ అనాథ శరణాలయం విద్యార్థుల కోచ్ చెన్న పవన్‌కుమార్ ఇంటర్నేషనల్ కిక్ బాక్సింగ్ రిఫరీ ఆధ్వర్యంలో టీం కోచ్ బి.వెంకట రామసాయి శిక్షణలో విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించినందుకు రాష్ట్రస్థాయిలో ప్రతిభ కనపరిచినందుకు ఉపాధ్యాయ బృందం కోచ్ చెన్న పవన్‌కుమార్‌ను సత్కరించారు. కార్యాక్రమంలో పీఈటీ ఎస్.ఉమామహేశ్వరి, సీఎంఎస్ అనాథాశ్రమ వార్డెన్ రమేష్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

పౌష్టికాహారంపై అవగాహన పెంచుకోవాలి

తెనాలి క్రైం, సెప్టెంబరు 20 (ఆంధ్రజ్యోతి) : సరైన పోషకాహారం తీసుకోవడం ద్వారానే శారీరక మానసిక వికాసం కలుగుతుందని తెనాలి ఐసీడీఎస్ ప్రాజెక్టు అధికారి విజయగౌరి పేర్కొన్నారు. శనివారం స్థానిక సిఎంకాలనీలో జరిగిన పోషణ్ మహా కార్యక్రమంలో పౌష్టికాహారంపై అవగాహన కల్పించారు. గర్భవతులు, బాలింతలు వీధుల వెంట అమ్మకాలు సాగించే చిరతిళ్లు ముఖ్యంగా కల్తీ నూనెలతో ఆకర్షణ కోసం రంగులు కలిపిన ఆహార పదార్థాలు తీసుకోకూడదన్నారు. వైద్యులు తెలిపిన పోషకాహారం తీసుకోవడం వలన తల్లిబిడ్డలు ఆరోగ్యంగా ఉంటారన్నారు. ఇష్టంగా ఉందని ఒకే పదార్థాన్ని అధికంగా తీసుకోవడం కూడా హానికరమన్నారు. ఈ సందర్భంగా చైల్డ్ హెల్ప్‌లైన్ గుంటూరు టీమ్ మెంబరు లక్ష్మణ్‌నందన్ బాలల హక్కులు, బాల్య వివాహాలు జరగకుండా ప్రతివారు బాధ్యత తీసుకోవాలన్నారు. ఇందులో 23వ వార్డు కౌన్సిలర్ శిరీష, సూపర్‌వైజర్లు నాగమణి, అంగన్‌వాడీ టీచర్లు, ఎఎన్ఎంలు పాల్గొన్నారు.

డ్రెయిన్‌పై రైతుబజారు దుకాణాలా?

తెనాలి అర్బన్, సెప్టెంబరు 20 (ఆంధ్రజ్యోతి): డ్రెయిన్‌పై ఆక్రమణలను తొలగించాల్సిన అధికారులే రైతుబజారు కోసం దుకాణాలు ఏర్పాటు చేయడం విడ్డూరంగా ఉందని పట్టణ పరిసర ప్రాంత అభివృద్ధి సంఘం అధ్యక్షుడు దర్శి శివకోటేశ్వరరావు పేర్కొన్నారు. సంఘ సభ్యులతో కలిసి స్థానిక కొత్తపేటలోని ఎల్ఐసి కార్యాలయం వద్ద జంపని డ్రెయిన్, దుకాణాలను శనివారం పరిశీలించారు. డ్రెయిన్ సజావుగా పారేలా చూడాల్సిన అధికారులే చట్ట విరుద్ధంగా వాటిపై నిర్మాణాలు చేస్తే వ్యర్థాలు నిలిచిపోయినప్పుడు శుభ్రం చేయడం ఎలా అని ప్రశ్నించారు. డ్రెయిన్‌పై షాపులను తొలగించే వరకు సంఘం పోరాటం చేస్తుందని, అవసరమైతే కోర్టును ఆశ్రయిస్తామని హెచ్చరించారు. సభ్యులు ఆరీఫ్, శివశంకరరావు, కమల్‌కుమార్, రాజేష్, సోమయ్య శాస్త్రి, మురళి, చిరంజీవి, సత్యనారాయణ పాల్గొన్నారు.


డ్రెయిన్‌పై నిర్మించిన రైతుబజారు దుకాణాలను పరిశీలిస్తున్న సంఘ సభ్యులు

జిల్లా ప్రభుత్వ వైద్యశాలలో స్వర్ణాంధ్ర - స్వచ్ఛాంధ్ర


ప్రభుత్వ వైద్యశాల ఆవరణను శుభ్రం చేస్తున్న వైద్యులు, సిబ్బంది


కొల్లిపర: అత్తోటలో ర్యాలీ నిర్వహిస్తున్న అధికారులు, విద్యార్థులు

తెనాలి అర్బన్, సెప్టెంబరు 20 (ఆంధ్రజ్యోతి): స్థానిక జిల్లా ప్రభుత్వ వైద్యశాలలో శనివారం స్వచ్ఛాంధ్ర స్వర్ణాంధ్ర కార్యక్రమం నిర్వహించారు. ఆసుపత్రి ఆవరణను ఊడ్చి శుభ్రం చేశారు. ఆవరణలో మొక్కలు నాటారు. సూపరింటెండెంట్ డాక్టర్ సౌభాగ్యవాణి మాట్లాడుతూ, రోగులు ఎక్కువగా వచ్చే ఆసుపత్రి లోపల, బయట పరిశుభ్రంగా ఉంచుకునేందుకు ప్రతి నెలా ప్రభుత్వం ప్రవేశ పెట్టిన ఈ కార్యక్రమం దోహదపడుతుందన్నారు. చేతులను శుభ్రంగా కడుక్కోవాలని, ఇంటి పరిసరాలను ఎప్పటికప్పుడు శుభ్రంగా ఉంచుకోవాలని తద్వారా రోగాలు వ్యాప్తి చెందకుండా ఉంటాయన్నారు. రాజేశ్వరి, డాక్టర్ నరేంద్ర, డాక్టర్ రామాంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

● డీఎల్‌పీవో స్వరూపరాణి

కొల్లిపర, సెప్టెంబరు 20(ఆంధ్రజ్యోతి):పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని డీఎల్‌పీవో స్వరూపరాణి అన్నారు. శనివారం మండల పరిధిలోని అత్తోటలో స్వర్ణాంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా అధికారులు, విద్యార్థులు, గ్రామస్తులు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా స్వరూపరాణి మాట్లాడుతూ గ్రామాల్లో మురుగునీరు నిల్వఉండకుండా చూచుకోవాలన్నారు. బహిరంగ మలవిసర్జన చేయడం వలన అంటువ్యాధులు వచ్చే అవకాశం ఉందన్నారు. రోడ్ల పక్కన చెత్తచెదారం లేకుండా చూచుకోవాలన్నారు. పారిశుద్యం పట్ల ప్రత్యేక దృష్టి పెట్టాలని అధికారులకు తెలియజేశారు. కార్యక్రమంలో ఎంపీడీవో విజయలక్ష్మి, డిప్యూటీ ఎంపీడీవో భార్గవ్, ఉపాధ్యాయులు, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

విధులకు ఆటంకం కల్పించిన వ్యక్తిపై కేసు

తెనాలి క్రైం, సెప్టెంబరు 20 (ఆంధ్రజ్యోతి): ప్రభుత్వ ఉద్యోగి విధులకు ఆటంకం కలిగించిన వ్యక్తిపై కేసు నమోదు చేసినట్లు రూరల్ పోలీసులు శనివారం తెలిపారు. బుర్రిపాలెం పంచాయతీ పరిధిలోని పాత ఎస్‌సి కాలనీలో డ్రైనేజీ కాల్వను పూడ్చివేసి మురుగు పారుదలకు అడ్డంకి కల్పిస్తున్న దాసరి మోహనరావు, ఇతరులకు దానిని తొలగించాలని ఎన్నిసార్లు చెప్పినా వినకపోవడంతో గ్రామ పంచాయతీ కార్యదర్శి ఎ.ఇంద్రజ ఫిర్యాదు మేరకు మోహనరావు, ఇతరులపై కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు.

వీవీఐటీయూలో కెరీర్ సంసిద్ధత ప్రణాళికపై సదస్సు


జ్ఞాపిక అందజేస్తున్న యూనివర్సిటీ అధ్యాపకులు

పెదకాకాని, సెప్టెంబర్20(ఆంధ్రజ్యోతి): వాసిరెడ్డి వెంకటాద్రి ఇంటర్నేషనల్ టెక్నలాజికల్ యూనివర్శిటీలో విద్యార్థులకు కెరీర్ ఎంపిక, పరిశ్రమల నైపుణ్యాలపై శనివారం అవగాహన సదస్సు జరిగింది. స్కైడ్ సొల్యూషన్స్ ఇండియా వైస్ ప్రసిడెంట్ వెంకటరమణ కెరీర్ సంసిద్ధత, ప్రణాళిక గురించి ఇండస్ట్రీ ఎక్స్పర్ట్ టాక్ కార్యక్రమాన్ని నిర్వహించారు. విద్యార్థులు ఉద్యోగాల్లో రాణించాలంటే కమ్యునికేషన్, విలువలతో కూడిన విద్య, వ్యక్తిగత నైపుణ్యాలను పెంపొందించుకోవాలని సూచించారు. కోర్ విభాగాలైన ఈఈ ఈ, సివిల్, మెకానికల్ విద్యార్థులకు భవిష్యత్తుతో మంచి అవకాశాలు రానున్నాయన్నారు. వాటికి తగ్గట్లు ఆధునిక సాంకేతిక నైపుణ్యాలతో సన్నద్ధం కావాలన్నారు. కోర్ విభాగాధిపతులతో సమీక్ష నిర్వహించారు. విసి ప్రొఫెసర్ కోడాలి రాంబాబు వెంకటరమణను స త్కరించారు. కార్యక్రమంలో రిజిస్ట్రార్ వై.మల్లికార్జునరెడ్డి, ప్లే స్మెంట్స్ డైరెక్టర్ వెంకటేష్, ప్లేస్మెంట్, ట్రైనింగ్ ఆఫీసర్ మాధవ్ పాల్గొన్నారు.

జమాతే ఉలేమా అధ్యక్షుడిగా రహంతుల్లా

పొన్నూరు టౌన్, సెప్టెంబరు 20(ఆంధ్రజ్యోతి): జమాతే ఉలేమా పొన్నూరు శాఖ అధ్యక్షుడిగా షేక్ రహంతుల్లా ఎన్నికయ్యారు. పట్టణంలోని మర్కస్ మసీదులో శనివారం ముఫ్తీ బసీద్‌సాహెబ్ ఆధ్వర్యంలో ఉలేమా ఎన్నికలు జరిగాయి. అధ్యక్షుడిగా షేక్ రహంతుల్లా, ఉపాధ్యక్షుడిగా మౌలానా అబ్దుల్‌సాహెబ్, మునజీరుల్ ఇస్లాం సాహెబ్‌లను ఎన్నుకున్నారు. నూతన కార్యవర్గసభ్యులను సహచర సిబ్బంది అభినందించారు.

పొరపాట్లు లేకుండా ఓటర్ల జాబితా తయారీ


సమావేశంలో మాట్లాడుతున్న తహసీల్దార్ జియావుల్‌హక్

పొన్నూరు టౌన్, సెప్టెంబరు 20 (ఆంధ్రజ్యోతి): రివిజన్ ఓటర్ల జాబితా తయారీలో పొరపాట్లకు తావు ఇవ్వరాదని తహసీల్దార్ మహ్మద్ జియావుల్ హక్ ఆదేశించారు. స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో శనివారం బూత్‌లెవల్ అధికారుల సమావేశం జరిగింది. 2026 సంవత్సరానికి సంబంధించి స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ ఓటర్ల జాబితాతో మ్యాపింగ్ చేయాలని ఆదేశించారు. అవకతవకలకు ఆస్కారం లేకుండా మ్యాపింగ్ చేయాలని సూచించారు. అందుబాటులో ఉన్న ఓటర్ల జాబితాలన బీఎల్వోలకు అందించారు. ఇంటింటికీ వెళ్లి ఓటర్ల జాబితాలు సరిచూసి మృతుల పేర్లు, శాశ్వత వలసలు వెళ్లిన వారి పేర్లు తొలగించాలని ఆదేశించారు. 18ఏళ్లు నిండిన ప్రతిఒక్కరిని ఓటర్లుగా చేర్పించాలని సూచించారు. ఈ సమావేశంలో సూపరింటెండెంట్ ఆలేటి మాధవి, ఆర్ఐ రామారావు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

దసరా ఉత్సవాలకు సిద్ధం

● రేపు బాలా త్రిపురసుందరీ దేవిగా దర్శనం


ఆలయ ముఖద్వారం


ఆలయ ప్రాంగణంలో రంగురంగుల విద్యుత్ దీపాలతో ప్రత్యేక అలంకరణ

పెదకాకాని, సెప్టెంబర్ 20(ఆంధ్రజ్యోతి): పెదకాకానిలోని మల్లేశ్వర స్వామి దేవస్థానంలో సోమవారం నుంచి దసరా నవరాత్రి మహోత్సవాలు ప్రారంభం కానున్నాయి. ఉత్సవాల నిర్వహణకు ఏర్పాట్లు పూర్తి చేసినట్లు ఆలయ ఉప కమిషనర్ జి.లీలా కుమార్ శనివారం తెలిపారు. మొదటి రోజు భ్రమరాంబ అమ్మవారు బాలా త్రిపురసుందరీ దేవిగా భక్తులను దర్శనమివ్వనున్నారని తెలిపారు. ఉత్సవాల్లో ప్రతి రోజు ఉదయం 5 గంటలకు సుప్రభాతసేవ, హారతులు, విఘ్నేశ్వరపూజ, పుణ్యాహవచనం, పంచగవ్య ప్రాశన, మహన్యాసపూర్వక ఏకాదశ రుద్రాభిషేకాలు జరుగుతాయని, సాయంత్రం 5 గంటల నుంచి భ్రమరాంబదేవికి ప్రత్యేక కుంకుమార్చనలు, పంచ హారతులు, ఆలయ ప్రదక్షిణ, తీర్థప్రసాదాల వినియోగం ఉంటుందని ఉప కమిషనర్ వెల్లడించారు. శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా ప్రత్యేక విద్యుద్దీపాలంకరణ చేశారు. యాగశాలకు ప్రత్యేక పూల అలంకరణ గావించి, దేవస్థాన ఆర్చిగేటు వద్ద ప్రత్యేక విద్యుత్ కటౌట్ ఏర్పాటు, అన్నప్రసాద భవనంలో భక్తులకు ఉచిత అన్నప్రసాద వితరణ, ప్రసాదం పంపిణీ ఏర్పాటు చేశారు. ప్రతిరోజు సాయంత్రం భజన కాలక్షేపం, కూచిపూడి నృత్యం, శ్రీ కృష్ణరాయభారం, మోహినీ భస్మాసుర నాటకం తదితర సాంస్కృతి ప్రదర్శనలు ఇవ్వనున్నారు.

తెలుగు చలనచిత్ర సీమలో అక్కినేనికి ప్రత్యేక స్థానం

తెనాలి అర్బన్, సెప్టెంబరు 20(ఆంధ్రజ్యోతి): తెలుగు చలనచిత్ర సీమలో అక్కినేని నాగేశ్వరరావు ప్రత్యేక స్థానం సొంతం చేసుకున్నారని స్వరలయ వేదిక అధ్యక్షుడు సాయి లక్ష్మరాజు చెప్పారు. వేదిక ఆధ్వర్యంలో శనివారం అక్కినేని జయంతి పురస్కరించుకుని ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, బాలరాజు సినిమాలో కథా నాయకునిగా నట జీవితాన్ని ప్రారంభించి ఎన్నో చిత్రాలతో నూతన ఒరవడి సృష్టించారని చెప్పారు. ఫణీంద్ర, తిరుమలరావు, వెంకయ్య, మూర్తి, రమణయ్య, ఉమామహేశ్వరరావు పాల్గొన్నారు. అక్కినేని సినీ గీతాలను ఆలపించారు.


నాగేశ్వరరావు చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న వేదిక సభ్యులు

ప్రజారోగ్య సిబ్బందికి ఉచిత వైద్యపరీక్షలు


వైద్యశిబిరాన్ని పరిశీలిస్తున్న కమిషనర్ రమేష్‌బాబు

పొన్నూరు టౌన్, సెప్టెంబరు 20 (ఆంధ్రజ్యోతి): ప్రజారోగ్య సిబ్బంది తమ ఆరోగ్యాన్ని లెక్కచేయకుండా ప్రజలకోసం నిరంతరం శ్రమించే శ్రమజీవులను మున్సిపల్ కమిషనర్ ముప్పాళ్ల రమేష్‌బాబు అన్నారు. పురపాలక సంఘ కార్యాలయంలో శనివారం ప్రజారోగ్య సిబ్బందికి స్వచ్ఛతాహీసేవా కార్యక్రమంలో భాగంగా ఉచిత వైద్యశిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా సిబ్బందికి సాధారణ వైద్యపరీక్షలు రక్తపోటు, మధుమేహ నిర్ధారణ వంటి పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. ఆరోగ్యకరమైన జీవనశైలి, పౌష్టికాహారం అంటువ్యాధుల గురించి కమిషనర్ రమేష్‌బాబు సిబ్బందికి సూచనలిచ్చారు. ప్రజారోగ్య సిబ్బంది సేవలను గుర్తించి వారి ఆరోగ్య సంరక్షణకోసం ఈ శిబిరం నిర్వహించినట్లు తెలిపారు. కార్యక్రమంలో మెడికల్ ఆఫీసర్ డాక్టర్ ఫిరోజ్‌ఖాన్, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

శ్రీవిద్యా పీఠంలో 29న వీణసంగీత ఉత్సవం


కరపత్రాలు ఆవిష్కరిస్తున్న ప్రజ్ఞానంద సరస్వతి

తెనాలి అర్బన్, సెప్టెంబరు 20 (ఆంధ్రజ్యోతి): గంగానమ్మపేటలోని శ్రీవిద్యా పీఠంలో వీణసంగీత ఉత్సవం నిర్వహిస్తున్నట్లు ప్రజ్ఞానంద సరస్వతి స్వామి చెప్పారు. ఉత్సవ కరపత్రాలను శనివారం ఆవిష్కరించారు. సరస్వతి అమ్మవారి చేతిలో ఉండే వీణ ఎంతో ప్రాధాన్యత కలిగి ఉందని, 108 వీణలను ఒకేరోజు దర్శించేలా ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఈ నెల 29న నిర్వహించే కార్యక్రమంలో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని కోరారు. వక్కలగడ్డ రామమోహనరావు, మురళీమనోహర్, రాజేశ్వరరావు, లోకనాథం, సుధీర్, ముద్దాభక్తుని రమణయ్య పాల్గొన్నారు.

రేపు మంగళగిరిలో మెగా జాబ్ మేళా

మంగళగిరి సిటీ, సెప్టెంబరు 20(ఆంధ్రజ్యోతి): ఏపీ నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో ఈ నెల 22న మంగళగిరి వీటీజేఎం అండ్ ఐవీటీఆర్ డిగ్రీ కళాశాల ఆవరణలో ఉదయం 9 నుంచి సాయంత్రం 4 గంటల వరకు మెగా జాబ్‌మేళా నిర్వహిస్తున్నట్టు జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి కొండా సంజీవరావు తెలిపారు. పదవ తరగతి, ఇంటర్మీడియేట్, డిప్లమా చదువుకున్న 18 నుంచి 35 సంవత్సరాల మధ్య నిరుద్యోగ యువతీ, యువకులు బయోడేటా, ఎడ్యుకేషన్ సర్టిఫికెట్స్ జిరాక్స్, ఆధార్ జిరాక్స్, పాస్‌పోర్ట్ ఫొటోతో ఇంటర్వ్యూకు హాజరు కావాలన్నారు. వివరాలకు బాజీ 77805 88993, శ్రావణి 93473 72996లో సంప్రదించాలన్నారు.

పశ్చిమడెల్టాకు 6407 క్యూసెక్కుల నీరు

దుగ్గిరాల, సెప్టెంబరు 20(ఆంధ్రజ్యోతి): ప్రకాశం బ్యారేజి నుంచి పశ్చిమ డెల్టాకు 6407 క్యూసెక్కునీరు శనివారం విడుదల చేస్తున్నట్లు నీటిపారుదలశాఖ అధికారులు తెలిపారు. దుగ్గిరాల సబ్‌డివిజన్ నుంచి హైలెవెల్ చానల్‌కు నీటివిడుదల నిలిపివేశారు. రేపల్లె కాల్వకు 1711, తూర్పుకాల్వకు 605, పశ్చిమకాల్వకు 243, నిజాంపట్నంకాల్వకు 435, కొమ్మమూరుకాల్వకు 3100క్యూసెక్కులు విడుదలచేస్తున్నారు.

గుండాలపాడులో వైద్య శిబిరం

ఫిరంగిపురం, సెప్టెంబరు 20(ఆంధ్రజ్యోతి): మండలంలోని గుండాలపాడులో స్వస్థ్ నారి సశక్తి పరివార్ అభియాన్ వైద్యశిబిరం నుదురుపాడు పీహెచ్‌సీ ఆధ్వర్యంలో శనివారం నిర్వహించారు. 123మందికి వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు అందజేశారు. కార్యక్రమంలో కాంద్రు దాసయ్య, ఆళ్ళ కృష్ణమూర్తి, ప్రసన్న, డాక్టర్ యానీగ్రేస్, సీహెచ్‌వో లక్ష్మి, హెల్త్ సూపర్‌వైజర్లు కొండపల్లి సుదర్శనరాజు పాల్గొన్నారు.

సంచార గ్రంథాలయం సేవలు

మంగళగిరి, సెప్టెంబరు 20(ఆంధ్రజ్యోతి): డాక్టర్ ఆకురాతి కోదండరామయ్య ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సంచార గ్రంథాలయం శనివారం మంగళగిరి పట్టణంలోని పలు పాఠశాలలను సందర్శించింది. విద్యార్థుల్లో పాఠశాల స్థాయి నుంచి పఠనాసక్తిని పెంపొందించేందుకు సంచార గ్రంథాలయాన్ని ఏర్పాటుచేసినట్టు కోదండరామయ్య తెలిపారు.

పర్యావరణ పరిరక్షణకు మొక్కలు పెంచాలి

తాడికొండ(పొన్నెకల్లు), సెప్టెంబరు 20(ఆంధ్రజ్యోతి): పర్యవరణాన్ని పరిరక్షణకు ప్రతి ఒక్కరూ ఇంటిలో మొక్కలుపెంచాలని పొన్నెకల్లు టీడీపీ గ్రామ పార్టీ అధ్యక్షుడు నెల్లూరి కాంతారావు పేర్కొన్నారు. శనివారం పొన్నెకల్లు జడ్పీ హైస్కూల్లో స్వచ్ఛ ఆంధ్ర-స్వర్ణ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా మొక్కలను నాటారు. ఐసీడీఎస్ సూపర్‌వైజర్ వెంకటేశ్వరమ్మ జూట్ బ్యాగులు, క్లాత్ సంచులు వినియోగించాలన్నారు. కార్యక్రమంలో పంచాయతీ సెక్రటరి మహమ్మద్ జానీ, పొన్నెకల్లు సొసైటీ డైరెక్టర్ మొహమ్మద్ రఫీ, టీడీపీ ప్రధానకార్యదర్శి షేక్ మొహిద్దిన్, తాడికొండ నియోజకవర్గ ఐటీడీపీ అధ్యక్షుడు రాజశేఖర్ పాల్గొన్నారు.

సులభతర విద్యాబోధనతో ఉత్తమ ఫలితాలు

కాకుమాను, సెప్టెంబరు 20(ఆంధ్రజ్యోతి): సులభతర విద్యాబోధనతోనే వెనుకబడిన విద్యార్థులు కూడా ఉత్తమ ఫలితాలు సాధిస్తారని ఎంఈవో కెన్నడీ అన్నారు. స్థానిక జడ్పీ హైస్కూల్లో శనివారం కాకుమాను సముదాయ పాఠశాలల హెచ్‌ఎంలతో సమావేశం జరిగింది. స్కూల్ కాంప్లెక్స్ చైర్మన్ భాస్కర్ ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో ఎంఈవో మాట్లాడుతూ వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ చూపాలన్నారు. కార్యక్రమంలో ఈవూరి శ్రీనివాస్, నన్నపనేని వీరయ్య చౌదరి, రంగారావు, వీరాస్వామి పాల్గొన్నారు.

పర్యావరణ సమతుల్యతతో మానవ మనుగడ

ఫిరంగిపురం, సెప్టెంబరు 20(ఆంధ్రజ్యోతి): మానవ మనుగడకు పర్యావరణ సమతుల్యతే ప్రధానమని టీడీపీ మాజీ నేషనల్ మీడియా కో-ఆర్డినేటర్ బత్తుల వేణుగోపాల్‌బాబు అన్నారు. శనివారం మండలంలోని వేములూరిపాడులో జరిగిన స్వచ్ఛాంధ్ర, స్వర్ణాంధ్ర కార్యక్రమాల్లో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా సర్పంచ్ కొరవి చినఆనంద్, సొసైటీ చైర్మన్ కటికల రామకోటేశ్వరరావు ర్యాలీ నిర్వహించి, మొక్కలు నాటారు. తహసీల్దార్ జెప్రసాదు, ఇన్‌చార్జ్ ఎంపీడీవో కె.రవిబాబు, ఈవోపీఆర్‌డీ వెంకటేశ్వర్లు మొక్కలు నాటారు. అలాగే 113 తాళ్ళూరులో టీడీపీ గ్రామ అధ్యక్షులు డేగల సీతారామయ్య తదితరులు ర్యాలీచేసి మొక్కలు నాటారు. కార్యక్రమంలో సయ్యద్ రబ్బానీ, రఫీ, అరీఫుల్లా, జూలూరి గోపీ తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి పోటీలకు వేములూరిపాడు విద్యార్థులు

మండలంలోని వేములూరిపాడు జెడ్పీ హైస్కూల్‌కు చెందిన నలుగురు విద్యార్థులు ఉమ్మడి గుంటూరు జిల్లా సర్కిల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికయ్యారని హెచ్‌ఎం కె.వెలాంగిని రాజు శనివారం తెలిపారు. మార్షల్ ఆర్ట్స్ అండర్ - 14 బాలికల విభాగంలో పి.ఉమారవళి, బాలుర విభాగంలో పి.మనోహర్, పి.జాన్‌సైదా, అండర్ - 17 బాలికల విభాగంలో పి.అరీఫా ఎంపికైందన్నారు. వీరు ఈ నెల 19న చిలకలూరిపేట ఏఎంజీ స్కూల్‌లో జిల్లా స్థాయి పోటీల్లో ప్రతిభ కనబరిచారు.

రెరా డైరెక్టర్ శ్రీనివాసరావుకు అభినందనలు



శ్రీనివాస్‌ను అభినందిస్తున్న శివనాగేశ్వరరావు

పెదనందిపాడు,సెప్టెంబరు 20(ఆంధ్రజ్యోతి): రాష్ట్ర రెరా డైరెక్టర్‌గా ఎన్నికైన దామచర్ల శ్రీనివాసరావును చెన్నుపాటి డెవలపర్స్ అధినేత చెన్నుపాటి శివనాగేశ్వరరావు మర్యాదపూర్వకంగా ఆయన కార్యాలయంలో కలిసి శనివారం అభినందనలు తెలిపారు. పార్టీకి కట్టుబడి పనిచేసే వారికి గుర్తింపు ఉంటుందనడానికి నిదర్శనం దామచర్ల శ్రీనివాసరావు అని తెలిపారు. ఆయన వెంట మేనేజర్ తేళ్ల సుబ్బారావు ఉన్నారు.

ఓటరు జాబితాలో అవకతవకలకు తావు లేదు

పెదనందిపాడు, సెప్టెంబరు 20(ఆంధ్రజ్యోతి): రివిజన్ ఓటర్ల జాబితా తయారీలో పొరపాట్లు, అవకతవకలకు తావు ఇవ్వరాదని తహసీల్దార్ హేనాప్రియ ఆదేశించారు. స్థానిక పీఏఎస్ కళాశాలలో శనివారం బూత్‌లెవల్ అధికారుల సమావేశం జరిగింది. 2026 సంవత్సరానికి సంబంధించి స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ ఓటర్ల జాబితాతో మ్యాపింగ్ చేయాలని ఆదేశించారు. అవకతవకలకు ఆస్కారం లేకుండా మ్యాపింగ్ చేయాలని సూచించారు. అందుబాటులో ఉన్న ఓటర్ల జాబితాలన బీఎల్వోలకు అందించారు. ఇంటింటికీ వెళ్లి ఓటర్ల జాబితాలు సరిచూసి మృతుల పేర్లు, శాశ్వత వలసలు వెళ్లిన వారి పేర్లు తొలగించాలని ఆదేశించారు. 18ఏళ్లు నిండిన ప్రతిఒక్కరిని ఓటర్లుగా చేర్పించాలని సూచించారు. కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ షేక్ కరిముల్లా, ఆర్‌ఐ అబీద్ పాల్గొన్నారు.

ఎరువుల దుకాణంలో విజిలెన్స్ తనిఖీలు

పెదనందిపాడు, సెప్టెంబరు 20 (ఆంధ్రజ్యోతి): మండల కేంద్రం పెదనందిపాడు ఎరువుల దుకాణాల్లో శనివారం విజిలెన్స్ అధికారులు తనిఖీలు నిర్వహించారు. సాయిరాం జనరల్ మర్చంట్స్, రాధికా ఎంటర్‌ప్రైజెస్, సాయివాసవీ ట్రేడర్స్‌దుకాణాల్లో రికార్డులను, స్టాకు పరిశీలించారు. రైతులకు తప్పనిసరిగా బిల్లులు ఇవ్వాలని, స్టాక్ బోర్డులో నిల్వలను ప్రచురించాలని విజిలెన్స్ సీఐ కొమ్మాలపాటి చంద్రశేఖర్ తెలిపారు. ఆయన వెంట ఏవో ఆదినారాయణ, సిబ్బంది ఉన్నారు.

స్వచ్ఛాంధ్ర నినాదంతో స్వర్ణాంధ్రకు నాంది పలుకుదాం



మొక్కలు నాటుతున్న డీఎల్‌డీఓ కుసుమశ్రీదేవి, గూడూరు వెంకట్రావు, సర్పంచ్ కుషీబాయి తదితరులు

దుగ్గిరాల, సెప్టెంబరు 20(ఆంధ్రజ్యోతి): స్వచ్ఛాంధ్ర, స్వర్ణాంధ్ర నినాదంతో పర్యావరణాన్ని కాపాడుకుందామని పరిసరాల పరిశుభ్రత, ప్లాస్టిక్‌కు దూరంగా ఉండటంతో పర్యావరణ కాలుష్యాన్ని నియంత్రించవచ్చని డీఎల్‌డీఓ కుసుమశ్రీదేవి అన్నారు. మండలంలోని పలుగ్రామాల్లో, మూడో శనివారం సందర్భంగా స్వచ్ఛాంధ్ర, స్వర్ణాంధ్ర అవగాహన ర్యాలీలు, అవగాహన సదస్సులు నిర్వహించారు. దుగ్గిరాల, ఈమని, చిలువూరు, పెనుమూలి తదితర గ్రామాల్లో ప్లాస్టిక్‌వద్దు, కాటన్‌ముద్దు, మొక్కలు పెంచండి, పర్యావరణాన్ని కాపాడండంటూ ర్యాలీ కొనసాగించారు. శివాలయం సెంటర్లో మానవహారం నిర్వహించారు. చిలువూరు, దుగ్గిరాల పంచాయతీపరిధిలో ర్యాలీ నిర్వహించి సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వాడబోమని ప్రతిజ్ఞచేశారు. దుగ్గిరాల, ఈమని, చిలువూరు గ్రామాల్లో జరిగిన కార్యక్రమాల్లో ఎంపీపీ షేక్ జబీన్, మండల ఉపాధ్యక్షురాలు పసుపులేటి సాయిచైతన్య, మాజీఎంపీపీ వెనిగళ్ల శ్రీకృష్ణప్రసాద్, దుగ్గిరాలలో జరిగిన కార్యక్రమంలో పీహెచ్‌సీ డాక్టర్ ఇందిర, గూడూరు వెంకట్రావు, యార్డు డైరెక్టర్ కొంగర జోగేంద్రప్రసాద్, అడపా వెంకట్రావు, జనసేన అధ్యక్షుడు పసుపులేటి శ్రీనివాసరావు, సర్పంచ్‌లు చిలువూరు మాణిక్యం, సిద్దెల ఉజ్వలహరిణీ, బాణావత్తు కుషీబాయి, ఎంపీటీసీ ఇన్‌చార్జి ఎంపీడీఓ చంద్రమోహన్, డిప్యూటీ ఎంపీడీఓ జవహర్‌లాల్, ఏపీఎం సురేష్‌కుమార్, ఈఓలు కె.వివేకానంద, శరత్,హౌసింగ్ ఏఈ సుబ్బారావు, గూడూరు వెంకట్రావు పాల్గొన్నారు.

పర్యావరణ పరిరక్షణకు కృషిచేయాలి

పెదనందిపాడు, సెప్టెంబరు 20(ఆంధ్రజ్యోతి): పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ కృషిచేయాలని మండల ప్రత్యేకాధికారి పి.జ్ఞానప్రసూన అన్నారు. స్వర్ణ ఆంధ్ర-స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాన్ని నిర్వహించారు. అధికారులు, పాఠశాలల విద్యార్థులు గ్రామంలో ర్యాలీ నిర్వహించి స్థానిక పాతబస్టాండ్ సెంటర్లో ప్రతిజ్ఞ చేశారు. అనంతరం పంచాయతీ కార్యాలయం వద్ద మొక్కలు నాటారు. పీఏఎస్ కళాశాలలో ప్రిన్సిపాల్ వీరరాఘవయ్య విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు. పోలీసుస్టేషన్లో ఎస్‌ఐ మధుపవన్, సిబ్బంది ఆవరణలో పిచ్చిచెట్లు, వ్యర్థాలను తొలగించారు. ఇన్‌చార్జ్ ఎంపీడీవో స్వామిరెడ్డి, ఈవోపీఆర్డీ వర్ధిని, ఎంఈవోలు కెనడీ, జాకబ్, సీడీపీవో విజయలక్ష్మీ, పలు శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.



మహిళలతో మాట్లాడుతున్న సీపీఎం నాయకులు

మౌలిక వసతులపై దృష్టిసారించాలి

● సీపీఎం జిల్లా కార్యదర్శి యార్లగడ్డ నేతాజీ

దుగ్గిరాల, సెప్టెంబరు 20(ఆంధ్రజ్యోతి): మండల కేంద్రం దుగ్గిరాలలోని ఎన్టీఆర్ కాలనీల్లో సీపీఎం నాయకులు శనివారం పర్యటించారు. సీపీఎం జిల్లా కార్యదర్శి యార్లగడ్డ నేతాజీ, జిల్లా నాయకులు ఈమని అప్పారావు, జెట్టి బాలరాజు, గొర్రిపాటి శ్రీనివాసరావు తదితరులు కాలనీలో నివాసం ఉంటున్న మహిళల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. డ్రెయినేజీ సౌకర్యం లేక, రోడ్డు నిర్మాణం చేపట్టక మురుగునీరు నిలిచిపోతోందని, విష జ్వరాలబారిన పడుతున్న పేదల ఇబ్బందులను తొలగించేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలన్నారు. సినిమాహాలు ఎదురుగా బకింగ్ హామ్ కాల్వపై వంతెన నిర్మించాలని, తాగునీటి కోసం ఏర్పాటు చేసిన కుళాయిల ద్వారా మంచినీటి సరఫరా ప్రారంభించాలని నేతాజీ రాష్ట్రప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

వైద్య శిబిరాలను సద్వినియోగించుకోవాలి

తుళ్లూరు, సెప్టెంబరు 20(ఆంధ్రజ్యోతి): స్వస్త్ నారీ స్వశక్త్ పరివార్ ప్రత్యేక వైద్య శిబబిరాలను మహిళలు వినియోగించుకోవాలని తుళ్లూరు ఎంపీడీఓ కానూరి శిల్పా సూచించారు. శనివారం వెలగపూడి పంచాయతీ కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన వైద్య శిబిరాన్ని ఆమె సందర్శించారు. వైద్య సిబ్బంది నుండి మందుల గురించి ఎంపిడిఓ వివరాలు అడిగి తెలుసుకున్నారు. మహిళలు అన్న రంగాలలో రాణించాలంటే ముందు సంపూర్ణ ఆరోగ్యవంతులుగా ఉండాలనే లక్ష్యంతో రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాలు అక్టోబరు 2 వరకు ప్రత్యేక వైద్య శిబిరాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. వడ్డమాను పంచాయతీ కార్యాలయం వద్ద వైద్య శిబిరం ఏర్పాటు చేసి మహిళలకు సేవలందించారు. వైద్యాధికారి శ్రీనివాసరావు శిబిరాన్ని పర్యవేక్షించారు.

నైపుణ్యాలను అభివృద్ధి చేసుకోవాలి

● ఎస్ఆర్ఎం అసోసియేట్ డీన్ ఎస్వీ రమణారావు

మేడికొండూరు సెప్టెంబర్ 20(ఆంధ్రజ్యోతి): ప్రతి విద్యార్థి చదువుతోపాటు వివిధ రకాల పరిశ్రమలకు అవసరమైన నైపుణ్యాలను అభివృద్ధి చేసుకుంటే ఎన్నో ఉద్యోగాలు ఉన్నాయని ఎస్ఆర్ఎం యూనివర్శిటీ అసోసియేట్ డీన్ ఎస్వీ రమణారావు పేర్కొన్నారు. ఎన్నారై ఇంజనీరింగ్ కళాశాలలో కెరియర్ మేనేజ్మెంట్ సైన్సెస్ అండ్ టెక్నాలజీపై శనివారం జరిగిన అవగాహన సదస్సులో ఆయన అతిథిగా ప్రసంగించారు. కళాశాల కార్యదర్శి, ఎమ్మెల్సీ ఆలపాటి రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ విద్యార్థులు మొదట ఎంచుకున్న రంగంలో విజయం సాధించడానికి అవసరమైన అవగాహన పెంపొందించుకొని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని చెప్పారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డి సంజయ్, హిందూ దినపత్రిక ఒరిస్సా బ్రాంచ్ మేనేజర్ ఐవీఎస్ పార్థసారధి వైస్ ప్రిన్సిపల్ శ్రీహరి రావు తదితరులతోపాటు బోధన బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు.

బోల్తా పడిన ప్రైవేట్ ట్రావెల్ బస్సు

ఫిరంగిపురం, సెప్టెంబరు 20(ఆంధ్రజ్యోతి): ప్రైవేట్ ట్రావెల్స్ బస్సు బోల్తా పడగా ఘోర ప్రమాదం తప్పింది. కొందరు ప్రయాణికులకు స్వల్ప గాయాలతో బయపడ్డారు. ఈ ఘటన శనివారం ఉదయం 6 గంటల సమయంలో గుంటూరు - కర్నూలు రహదారిలో మండలంలోని మేరిగపూడి వద్ద జరిగింది. గ్రామస్థుల కథనం ప్రకారం రాజస్థాన్ నుంచి శ్రీశైలం వెళ్తున్న ప్రైవేట్ బస్సు అదుపు తప్పి బోల్తా పడింది. బస్సులో ఉన్న 50 మంది ప్రయాణిస్తున్నారు. గ్రామస్తులు ప్రయాణికులను కిటికీల ద్వారా బయటకు తీశారు. క్షతగాత్రులను నరసరావుపేట ప్రభుత్వ ఆస్పత్రిలో చేర్పించారు.



మాట్లాడుతున్న చైర్మన్ కోయ సుబ్బారావు

కిట్స్‌లో ముగిసిన హ్యాకథాన్

వట్టిచెరుకూరు, సెప్టెంబరు 20(ఆంధ్రజ్యోతి): వింజనంపాడు గ్రామసమీపంలోని కిట్స్ కళాశాలలో సీఎస్ఈ విభాగం ఆధ్వర్యంలో ద్వితీయ సంవత్సరం విద్యార్థులకు ఐఓటీలో హ్యాకథాన్ శనివారం ముగిసింది. మొత్తం 84 టీమ్‌లు పాల్గొని వినూత్నమైన ఆవిష్కరణలను చేశారు. హ్యాకథాన్ కార్యక్రమాన్ని జ్యూరి ప్రతినిధులు ఎస్‌పి రాజేష్, ఇన్ఫోసిస్ ప్రాజెక్టు మేనేజర్ ఎం.పవన్‌కుమార్ ఎదుట ప్రదర్శించారు. ఐవోటి బెస్ట్ మానిటరింగ్ గ్రాండ్, ఐవోటి బెస్ట్ క్యూ మేనేజ్‌మెంట్ సిస్టం, స్మార్ట్‌మేన్ హోల్డ్ డిటెక్షన్ సమాజానికి ఎంతగానో ఉపయోగకరంగా ఉంటాయని కళాశాల చైర్మన్ కోయ సుబ్బారావు, సెక్రటరీ కోయ శేఖర్ కొనియాడారు. ప్రిన్సిపాల్ డాక్టర్ పి.బాబు, అకడమిక్ డైరెక్టర్ డాక్టర్ కె.హరిబాబు మాట్లాడుతూ ఇలాంటి హాకథాన్‌లు ఉద్యోగ అవకాశాలకు దోహదపడతాయన్నారు. ప్రొఫెసర్ రాజేష్ పాల్గొన్నారు.

చట్టసభల్లో రిజర్వేషన్లు కల్పిస్తే మోదీ పేరు శాశ్వతం

● బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కేసన శంకరరావు



సమావేశంలో మాట్లాడుతున్న కేసన శంకరరావు

మంగళగిరి సిటీ, సెప్టెంబరు 20(ఆంధ్రజ్యోతి): ఓబీసీలకు జనాభా దామాషా ప్రకారం చట్టసభలలో రిజర్వేషన్లు కల్పిస్తే ప్రధాని మోదీ పేరు చరిత్రపుటల్లో నిలిచిపోతుందని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కేసన శంకరరావు అన్నారు. మంగళగిరిలోని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యాలయంలో శనివారం ఆయన మీడియాతో మాట్లాడారు. జాతీయస్థాయిలో విద్య, ఉద్యోగ, రాజకీయరంగాలలో ఓబీసీలకు 46శాతం రిజర్వేషన్లు అమలు జరపాలనే విప్లవాత్మక నిర్ణయం ఎన్డీఏ ప్రభుత్వం తీసుకోబోతున్నట్టు తమకు సమాచారం ఉందన్నారు. సమావేశంలో బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షుడు క్రాంతికుమార్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నాగమల్లేశ్వరరావు, అనంతపురం అధ్యక్షుడు భాస్కర్‌బాబు, విజయవాడ నగర అధ్యక్షుడు చందు, నేతలు పాల్గొన్నారు.

మొక్కలు నాటండి.. పర్యావరణాన్ని కాపాడండి..



మొక్కలు నాటుతున్న డిప్యూటీ కమిషనర్ శ్రీకాంత్, టీడీపీ పట్టణ అధ్యక్షుడు వెంకట్రావు

తాడేపల్లి, సెప్టెంబరు 20(ఆంధ్రజ్యోతి): పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ సామాజిక బాధ్యతగా మొక్కలు నాటి, పర్యావరణాన్ని కాపాడాలని ఎంటీఎంసీ డిప్యూటీ కమిషనర్ శ్రీకాంత్ అన్నారు. తాడేపల్లి కొత్తూరులోని బకింగ్‌హామ్ కెనాల్ కాలువ వెంబడి మొక్కలు నాటే కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. తొలుత డిప్యూటీ కమిషనర్ శ్రీకాంత్, టీడీపీ తాడేపల్లి పట్టణ అధ్యక్షుడు వల్లభనేని వెంకట్రావు, ఇతర నాయకులతో కలిసి మొక్కలు నాటారు. ఈ సందర్భంగా డిప్యూటీ కమిషనర్ మాట్లాడుతూ ప్రతి నెలా మూడవ శనివారం ప్రజల భాగస్వామ్యంతో పరిశుభ్రత కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. ఎంటీఎంసీ శానిటేషన్, పర్యావరణ కార్యదర్శులు డి.రవికుమార్, షేక్ గౌసియా, టీడీపీ నాయకులు దాసు, సుందరరావు యాదవ్, పుల్లారెడ్డి, సాంబిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత

● ఎంటీఎంసీ కమిషనర్ అలీం బాషా



మొక్కలు నాటిన ఎంటీఎంసీ కమిషనర్ అలీం బాషా తదితరులు

మంగళగిరి సిటీ, సెప్టెంబరు 20(ఆంధ్రజ్యోతి): పర్యావరణ పరిరక్షణను ప్రతి ఒక్కరూ బాధ్యతగా స్వీకరించాలని మంగళగిరి-తాడేపల్లి నగరపాలక సంస్థ కమిషనర్ అలీం బాషా పిలుపునిచ్చారు. స్వచ్ఛతా హి సేవ కార్యక్రమాలలో భాగంగా మంగళగిరి ఏపీఎస్పీ రోడ్డు వద్ద గల శ్రీరామనగర్‌లో శనివారం ఎంటీఎంసీ అధికారులు, సిబ్బంది, కూటమి నేతలు సుమారు 350 మొక్కలు నాటారు. కాజ గ్రామంలో పాఠశాల విద్యార్థులతో కలిసి ర్యాలీ నిర్వహించి స్వచ్ఛ ఆంధ్ర ప్రతిజ్ఞ చేయించారు. హోం కంపోస్టు ఇంట్లో మొక్కలకు ఉపయోగించే విధానంపై ఎంటీఎంసీ అడిషనల్ కమిషనర్ శకుంతల అవగాహన కల్పించారు. కమిషనర్ అలీం బాషా మాట్లాడుతూ నగరపాలక సంస్థ పరిధిలో 15 రోజులపాటు స్వచ్ఛతా హి సేవ కార్యక్రమాలు జరుగుతాయన్నారు. టీటీడీ బోర్డు సభ్యురాలు తమ్మిశెట్టి జానకీదేవి, మునిసిపల్ మాజీ చైర్మన్ కాండ్రు శ్రీనివాసరావు, టీడీపీ పట్టణ అధ్యక్షుడు పడవల మహేష్, బీజేపీ నేత మునగపాటి వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

'నిర్మలా' విద్యార్థులకు డూప్లికేట్ సర్టిఫికెట్లు



విద్యార్థుల తల్లిదండ్రులకు సర్టిఫికెట్లను అందజేస్తున్న సీఐ శ్రీనివాసరావు

మంగళగిరి, సెప్టెంబరు 20 (ఆంధ్రజ్యోతి): ఆత్మకూరు నిర్మలా సీబీఎస్ఈ హైస్కూల్‌లో పదో తరగతి విద్యార్థుల ఒరిజినల్ మార్కులిస్టులు అదృశ్యమైన నేపథ్యంలో విద్యార్థుల భవిష్యత్తును కాపాడేందుకు ప్రభుత్వం సత్వర చర్యలు తీసుకుంది. మంత్రి లోకేశ్ చొరవతో యుద్ధప్రాతిపదికన డూప్లికేట్ సర్టిఫికెట్లను తెప్పించి విద్యార్థులకు అందజేశారు. శనివారం పాఠశాలలో మంగళగిరి రూరల్ సీఐ వై.శ్రీనివాసరావు, ఎస్ఐ చిరుమామిళ్ల వెంకట్ డూప్లికేట్ మార్కుల జాబితాను పరిశీలించారు. అనంతరం విద్యార్థులు, తల్లిదండ్రులకు మార్కులిస్టులను అందజేశారు. ఒరిజినల్ సర్టిఫికెట్ల అదృశ్యంపై సమగ్రంగా దర్యాప్తు చేస్తున్నామని, తప్పు చేసిన వారిపై చర్యలు తప్పవని స్పష్టం చేశారు.

రైతులు వ్యాపారవేత్తలుగా తయారు కావాలి

తుళ్లూరు, సెప్టెంబరు 20 (ఆంధ్రజ్యోతి): ప్రజారాజధాని అమరావతి నిర్మాణానికి భూములిచ్చిన రైతులను వ్యాపారవేత్తలుగా తీర్చిదిద్దేందుకు సీఆర్డీఏ, ఎస్ఆర్ఎం యూనివర్సిటీతో కలసి ఎంటర్‌ప్రెన్యూర్ డెవలప్మెంట్ ప్రోగ్రాం నిర్వహణకు సిద్ధమైంది. ఈ కార్యక్రమాన్ని రాజధాని ప్రాంతవాసుల భాగస్వామ్యంతో విజయవంతం చేసేందుకు శుక్రవారం నీరుకొండ ఎస్ఆర్ఎం యూనివర్సిటీ ప్రాంగణంలో రాజధాని ప్రాంత రైతులు, గ్రామపెద్దలతో సన్నాహక సమావేశం నిర్వహించింది. రానున్న రోజులలో రాజధాని అమరావతి ప్రాంతం బహుముఖంగా అభివృద్ధి చెందనున్న నేపథ్యంలో స్థానిక రైతులను ఎటర్‌ప్రెన్యూర్స్‌గా తీర్చిదిద్దేందుకు ఎస్ఆర్ఎం వర్శిటీ, సీఆర్డీఏ ఆధ్వర్యంలో పలు శిక్షణ కార్యక్రమాలు, వర్క్‌షాపులు నిర్వహిస్తామని సీఆర్డీయే అధికారులు రైతులకు తెలియజేశారు. కార్యక్రమాన్ని విజయవంతం చేసి రాజధాని అమరావతి అభివృద్ధికి సహకరించాలని రైతులకు విజ్ఞప్తి చేశారు. రైతుల నుంచి సూచనలు సీఆర్డీఏ అధికారులు, వర్శిటీ ప్రతినిధులు స్వీకరించారు. సమావేశంలో ఎస్ఆర్ఎం వర్శిటీ వీసీ సతీష్‌కుమార్, సీఆర్డీఏ, ఎస్ఆర్ఎం వర్శిటీ సామాజిక సంక్షేమ విభాగ అధికారులు పాల్గొన్నారు.

చేనేత పూర్వవైభవానికి కృషి

మంగళగిరి, సెప్టెంబరు 20 (ఆంధ్రజ్యోతి): చేనేత పరిశ్రమకు పూర్వవైభవం తెచ్చేందుకు సీఎం చంద్రబాబు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం చిత్తశుద్ధితో కృషి చేస్తుందని ఏపీ పద్మశాలి కార్పొరేషన్ చైర్మన్ నందం అబద్దయ్య అన్నారు. జాతీయ చేనేత అభివృద్ధి కార్యక్రమంలో భాగంగా మంగళగిరిలోని కమ్యూనిటీ హాలులో మంగళగిరి చేనేత స్మాల్ క్లస్టర్ డెవలప్‌మెంట్ ప్రోగ్రాం కింద కార్మికులకు శనివారం అవగాహనా సదస్సు నిర్వహించారు. అబద్దయ్య మాట్లాడుతూ నేతకార్మికుల్లో వృత్తి నైపుణ్యం, ఆదాయ, ఉపాధిమార్గాలను పెంచేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందన్నారు. చేనేత నేత గుత్తికొండ ధనుంజయరావు మాట్లాడుతూ కార్మికులకు 90శాతం సబ్సిడీతో మగ్గాలు, చేనేత పరికరాలను అందించాలనేదే స్మాల్ క్లస్టర్ ఉద్దేశమన్నారు. మంగళగిరి స్మాల్‌క్లస్టర్‌కు రూ.97.54 లక్షలు మంజూరు కాగా, తొలి విడతలో రూ.33.37 లక్షలు విడుదలయ్యాయని చెప్పారు. జిల్లా చేనేత జౌళిశాఖ సహాయ సంచాలకులు సీహెచ్ సాయిప్రసాద్, టీటీడీ బోర్డు సభ్యురాలు తమ్మిశెట్టి జానకీదేవి, తెలుగుమహిళ రాష్ట్ర కార్యదర్శి వింజమూరి ఆషాబాల, పట్టణ అధ్యక్షుడు పడవల మహేష్, నేతలు కారంపూడి అంకమ్మరావు, బట్టు చిదానందశాస్త్రి, డి రాజు, ఊట్ల శ్రీమన్నారాయణ, జె.వెంకటసుబ్బారావు, పి.లక్ష్మణరావు, ఏ నాగేంద్రం పాల్గొన్నారు.

జగన్ తెచ్చిన కౌలు రైతు చట్టాన్ని రద్దు చేయండి

మేడికొండూరు సెప్టెంబరు 20(ఆంధ్రజ్యోతి): జగన్ ప్రభుత్వ హయాంలో తెచ్చిన కౌలు రైతు చట్టాన్ని రద్దుచేస్తామని కూటమి ప్రభుత్వ ఎన్నికల వాగ్దానాన్ని నిలుపుకోవాలని జిల్లా కౌలు రైతు సంఘం అధ్యక్షుడు బొట్ల రామకృష్ణ డిమాండ్ చేశారు. రాష్ట్రంలో 85 శాతం భూమిని కౌలు రైతులే సాగు చేస్తున్నారన్నారు. కౌలు రైతుల సమస్యలపై ఈ నెల 22న నిర్వహించ తలపెట్టిన చలో అసెంబ్లీ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు కరీముల్లా, సుభాని, షేక్ బుడే తదితరులు పాల్గొన్నారు.

యూరియా పంపిణీ



స్లిప్‌లు పంపిణీ చేస్తున్న చైర్‌పర్సన్, సెక్రటరీ

వట్టిచెరుకూరు, సెప్టెంబరు 20 (ఆంధ్రజ్యోతి): మండలంలోని లేమల్లెపాడు గ్రామంలోని పీఏసీఎస్‌కు చేరిన 20 మెట్రిక్ టన్నులు యూరియాను శనివారం సొసైటీ చైర్‌పర్సన్ పాతూరి కృష్ణారావు, సెక్రటరీ రంగారావు, పంచాయతీ సెక్రటరీ శ్రీనివాసులరెడ్డి, మాజీ పీఏసీఎస్ అధ్యక్షుల పర్యవేక్షణలో పంపిణీ చేశారు. డీఏపీ, 20-20 ఇతర ఎరువులను సాధ్యమైనంత వరకు ప్రజాప్రతినిధుల సహకారంతో అందుబాటులోకి తెస్తామన్నారు. పీఏసీఎస్ మాజీ అధ్యక్షులు ఐనంపూడి నాగేశ్వరరావు, బొమ్మినేని భాస్కరరావు, గ్రామ దేవ దాయశాఖ చైర్‌పర్సన్ ఒంగోలు కృష్ణారావు తదితరులు యూరియా పంపిణీని పర్యవేక్షించారు.

ఉర్దూ స్కూల్ షెడ్డు నిర్మాణానికి

రూ.2.5 లక్షలు అందించిన మంత్రి లోకేశ్



కమిటీ సభ్యులకు ఆర్థికసాయం అందజేస్తున్న నేతలు

మంగళగిరి, సెప్టెంబరు 20 (ఆంధ్రజ్యోతి): మంగళగిరి పట్టణంలోని హజరత్ అలీ పీర్ల పంజాపై ఉర్దూ స్కూల్ రేకుల షెడ్డు నిర్మాణానికి మంత్రి నారా లోకేశ్ రూ.2లక్షల 50 వేల ఆర్థికసాయం చేశారు. ఉర్దూ స్కూల్ నిర్మాణానికి ఆర్థిక సహాయం అందించాలని కమిటీ సభ్యులు మంత్రి లోకేశ్‌ను కోరగా, స్పందించిన ఆయన స్థానిక టీడీపీ నాయకులతో శనివారం పీర్లపంజా కమిటీ సభ్యులకు నగదు అందజేశారు. ఉర్దూ పాఠశాల నిర్మాణానికి అడిగిన వెంటనే సాయం అందించడం పట్ల కృతజ్ఞతలు తెలిపారు. ఏపీ మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్ మహమ్మద్ ఇబ్రహీం, టీడీపీ పట్టణ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు పడవల మహేష్, షేక్ రియాజ్, మైనార్టీ సెల్ అధ్యక్షుడు షేక్ సుభానీ, నేతలు మద్దిరాల రమేష్‌బాబు, జగ్గారపు రాము, హుస్సేన్, గంజి లక్ష్మయ్య, బుడే, రఫీ పాల్గొన్నారు.

22 నుంచి మహంకాళీ నవరాత్రి ఉత్సవాలు

● 29, 30న సామూహిక అక్షరాభ్యాసం, కుంకుమార్చన

దుగ్గిరాల, సెప్టెంబరు 20(ఆంధ్రజ్యోతి): దుగ్గిరాల మండలం కెఆర్‌కొండూరులోని శ్రీమహంకాళీఅమ్మవారి నవరాత్రి ఉత్సవాలు ఈనెల 22నుంచి అక్టోబరు 2వతేదీ వరకూ 11రోజులపాటు జరుగుతాయని ఈఓ కోగంటి సునీల్ తెలిపారు. 22 సోమవారం శ్రీబాలాత్రిపురసుందరి అలంకారం, 23నశ్రీ గాయత్రీదేవి, 24న కాశీఅన్నపూర్ణేశ్వరి, 25న భద్రకాళీదేవి, 26న గౌరీదేవిగానూ, 27న శనివారం శ్రీలలితాత్రిపురసుందరి, 28న శ్రీమహాలక్ష్మీదేవి, 29న శ్రీసరస్వతీదేవిగా దర్శనమీయనుండగా, సామూహిక అక్షరాభ్యాసకార్యక్రమం నిర్వహించనున్నారు. 30న శ్రీదుర్గాదేవిగా భక్తులకు దర్శనమీయనుండగా, సామూహిక కుంకుమార్చన నిర్వహించనున్నారు. అక్టోబరు 1న శ్రీమహిషాసురమర్ధని, 2న శ్రీరాజరాజేశ్వరీదేవిగా భక్తులకు దర్శనమీయనున్నారు.

డిజిటలైజేషన్‌తో పారదర్శకత

తాడికొండ, సెప్టెంబరు 20(ఆంధ్రజ్యోతి): ప్రభుత్వం సేవలు పారదర్శకంగా అందాలంటే డిజిటలైజేషన్ తప్పనిసరి అని ఐసీడీఎస్ సూపర్‌వైజర్ కె.కృష్ణకుమారి అన్నారు. శనివారం తాడికొండ సచివాలయం-2 పరిధిలో సుపోషిత్ భారత్ సక్షం భారత్ కార్యక్రమంలో భాగంగా డిజిటలైజేషన్‌పై అవగాహన ర్యాలీని ఐసీడీఎస్ సిబ్బంది నిర్వహించారు. ఈ సందర్భంగా కృష్ణకుమారి మాట్లాడుతూ గర్భిణులు, బాలింతలు, పిల్లల వివరాలను ఆన్‌లైన్ చేయడం వలన ప్రభుత్వ సేవలు అందరికి చేరతాయన్నారు. ఏబీహెచ ఐడీ, ఏపీఏఆర్ ఐడీల ద్వారా ఆరోగ్యం, విద్యా వివరాలను నమోదు చేయటం జరుగుతుందని తెలిపారు. అనంతరం గ్రామంలో గర్భవతులు, బాలింతలు, తల్లులకు డాక్టర్స్ బీపీ, షుగర్, హెచ్‌బీ టెస్టులు చేసి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. పీహెచ్‌సీ డాక్టర్ వీవీ శైలజ, సీహెచ్‌వో పీ.నజీమా, ఆయుష్ డాక్టర్ రేష్మా, హెచ్‌వీ శివకుమారి, ఎంపీహెఈడీ మురళి పాల్గొన్నారు.

రక్తదానంతో పునర్జన్మ

తాడికొండ(మోతడక), సెప్టెంబరు 20(ఆంధ్రజ్యోతి): తల్లి జన్మనిస్తే.. రక్తదాత పునర్జన్మనిస్తారని మోతడక చలపతి ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపల్ కే.నాగ శ్రీనివాసరావు పేర్కొన్నారు. శనివారం కళాశాలలో శ్రీవెల్ఫేర్ సొసైటీ బ్లడ్ బ్యాంక్ ఆధ్వర్యంలో మెగా రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో సొసైటీ అధినేత పీవీఎస్.ప్రసాద్, డీన్ ఆఫ్ ఎగ్జామ్స్ డాక్టర్ వీ.వీ.సుబ్బారావు, డాక్టర్ బాలమురళీకృష్ణ, రామచంద్రరావు, శంకరరావు, శాంతిప్రియ, సాయిశ్రీనివాస్, నాగరవికిరణ్, రత్నబాబు, కళ్యాణ్‌కుమార్ పాల్గొన్నారు.